అక్టోబర్ 2006  Rs. 13 /-

చందమామ

60 సంవత్సరాలుగా విజ్ఞాన వినోదాలు విరజిమ్ముతూన్న విశిష్ట పత్రిక!

TEST YOUR IQ

- Who is an officer empowered to authenticate or attest documents?
- What is the official name of the Birla Planetariun in Chennai?
- If the collective noun of fish is a school, what is the equivalent for jellyfish?
- Pandas live in herds; right or wrong?
- "The more you eat, the less flavour; the less you eat, the more flavour." Which is the origin of this proverb?
- What is the present name of the Lushai hill region?
- Lagomorphs are not rodents. Mention one example.
- Mention the name of a fruit belonging to the rose family.

If you feel you are stumped, don't worry, you'll get all the answers in Junior Chandamama October 2006 issue. Go, grab a copy!

NOW AVAILABLE AT ALL LEADING BOOK SHOPS




Hiya! What has hit the animal world?

Listen hard and look keenly.

Do you hear the jingle of the jungle?



JUNGLE JINGLES



Each book priced Rs.35/- only

A set of five story books
with the whackiest and most interesting
collection of animal stories ever written –
for Rs.175/- only



CHANDAMAMA   Popular prakashan

FOR FURTHER ENQUIRIES CONTACT :
CHANDAMAMA INDIA LTD., 82, DEFENCE OFFICERS COLONY,
CHENNAI - 600 097.



చందమామ సంపుటి: 59 అక్టోబర్ 2006 సంచిక: 10



ఈ సంచికలో ...

ఈ నెల విశేషాలు









SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20

Remittances in favour of
Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal,
Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందా

ఎయిర్ మెయిల్ ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: 900

ఇండియాలో బుక్‌పోస్ట్ ద్వారా రూ. 150.00

చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ 'చందమామ ఇండియా లిమిటెడ్' పేరిట పంపించండి.



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

వృథా చేయకపోతే కొరత ఉండదు!

అక్టోబర్ 16వ తేదీ ప్రపంచ ఆహార దినోత్సవం జరుపుకుంటున్నాం. నిజానికి ఆహార ధాన్యాల కొరత లేకపోయినప్పటికీ, ప్రపంచంలో పలు ప్రాంతాలలో ప్రజలు తిండిలేక చనిపోవడం దారుణ సత్యం. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. అందులో ఒకటి ఆహార పదార్థాలను వృథాచేయడం. మనం ఆహారాన్ని వృథా చేస్తున్నామంటే, అది అందవలసిన వారికి అందకుండా అడ్డుపడుతున్నామన్నమాటే! ఇలా వృథా అవుతున్న ఆహారంలో సగానికి సగం మామూలుగా పిల్లలు తినే పళ్ళాలలోనే వృథా అవుతున్నదంటే సత్యదూరం కాదు. తల్లిదండ్రులే దీనికి పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది.

పిల్లలు ఇష్టపడే ఆరోగ్యకరమైన, పుష్టికరమైన ఆహారాన్ని వారికి ఇవ్వడం; వారు దాన్ని వృథా చేయకుండా తినేలా చూడడం తల్లిదండ్రుల బాధ్యత.

ఒకసారి మదర్ థెరీసా గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు. విందు ముగిశాక, మదర్ థెరీసా మేజాలపై వృథాగా పడిఉన్న ఆహార పదార్థాలను సేకరించి, అక్కడి వారందరూ సిగ్గుతో తలవంచుకునేలా చేశారట. "తమ జీవితకాలంలో ఇలాంటి ఆహార పదార్థాలను కళ్ళతో కూడా చూసి ఎరుగనివారు పలుమంది నా రక్షణలో ఉన్నారు. వీటిని వృథా చేయడం నాకు ఇష్టం లేదు," అన్నారట ఆమె ఉద్విగ్నభరిత కంఠస్వరంతో.

ఈ ఉదంతాన్ని మీ పిల్లలకు వివరించిచెప్పి వాళ్ళను గమనించండి. వాళ్ళేగనక, ఇకపై ఆహారాన్ని వృథా చేయం అన్న శపథం చేశారంటే–అది ఆ కరుణామూర్తికి సమర్పించే నిజమైన నివాళి అవుతుంది. అంతే కాదు –లేనివారిపట్ల పసిహృదయాలకున్న కనికరాన్ని అది సూచిస్తుంది!

సంపాదకుడు : **విశ్వం**

Visit us at : http://www.chandamama.org



పాఠకుల లేఖలు

ఆకాశంలో నెలకు ఒకసారే పున్నమి చందమామ. నేల మీద నెల అంతా చదువరుల చేతుల్లో 'చందమామ' మాసపత్రిక. మూడు తరాలుగా మా కుటుంబంలో అంతర్భాగమైన చందమామ వజ్రోత్సవ సంవత్సరంలో అడుగుపెట్టడం మాకెంతో ఆనందదాయకం.

ఇదివరలో 'దీపావళి' సందర్భంగా చందమామ ప్రత్యేక వ్యాసాలతో, కథలతో వచ్చేది. ఈ వజ్రోత్సవ సంవత్సరంలో ఒక విశిష్టసంచిక వెలువడితే బావుంటుంది. వ్యవస్థాపకుల జీవిత విశేషాలు, సంపాదకులు, చిత్రకారులు, ప్రముఖ రచయితలు, సంస్థ ప్రారంభం నుంచి ముద్రణ అభివృద్ధివంటి వివిధ విషయాలు చేర్చి ఒక సంపూర్ణ సంచిక తీసుకు రావడం సముచితంగా ఉంటుంది. తెలుగు నుంచి 13 భాషలకు పెరిగి 'దేశ సమైక్యతకు' విశిష్టసేవ చేస్తున్న చందమామ కుటుంబానికి ప్రత్యేక అభినందనలు.

– ఆర్.వి.ఎస్. రాజు, గణపవరం ప.గో.జిల్లా (ఆం.ప్ర)

'పాఠకుల లేఖలు' మళ్ళీ ప్రారంభించినందుకు సంతోషం. లోగడ చందమామలో 'ఈ నెలలో జన్మించిన మహనీయులు' అనే శీర్షిక వెలువడేది. దాన్ని మళ్ళీ ధరించండి. ధరలో కేవలం రెండు రూపాయలు మాత్రమే తేడా అయినప్పటికీ, సైజులో, ముద్రణలో తెలుగు, ఇంగ్లీషు చందమామల మధ్య ఎంతో తేడా ఉన్నది. దీన్ని తగ్గించమని ప్రార్థిస్తున్నాం. విదేశీ జానపద కథలు కొంతకాలం మమ్మల్ని అలరించాయి. వాటిని తిరిగి ప్రచురించగలరని ఆశిస్తున్నాం.

–వై. ఫణి, కావలి, నెల్లూరు జిల్లా (ఆం.ప్ర)

చందమామ ఎప్పటిలాగే ఈ నెల కూడా అందమైన ముఖచిత్రంతో మమ్మల్ని అలరించింది. లోపలి సీరియల్స్, కథలు బావున్నాయి. పాత కథలు, బొమ్మలు రిపీట్ అవటం చందమామ పాఠకులందరికీ ఆనందం కలిగించే విషయమే. 'రాకాసి లోయ' సీరియల్ కలర్స్ పాతమాదిరిగా యథాతథంగా ముద్రిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇటీవలి జానపద కథలు తెలుగు 'చందమామ' స్థాయికి తగినట్టుగా లేవు. ముఖ్యంగా బొమ్మలు వుంచినట్లున్న శంకర్, జయ, రజీ వంటి సీనియర్ ఆర్టిస్టుల చేత వేయించడం బావుంటుంది.

– డి. శివకుమార్, మచిలీపట్నం, కృష్ణాజిల్లా (ఆం.ప్ర)

దయ్యాలు చేసిన పెళ్ళి

కృష్ణవేణి సవతితల్లి పెంపకంలో, చిన్నతనం నుంచీ అష్టకష్టాలు పడింది. ఆమెకు ఇరవై ఏళ్ళ వయస్సు వస్తుండగా, తండ్రి ఏదో విష జ్వరంతో కాలం చేశాడు. కృష్ణవేణికి పెళ్ళి చెయ్యడం సవతితల్లి సుబ్బరత్తమ్మకు ఏమాత్రం ఇష్టంలేదు. కృష్ణవేణి పెళ్ళి చేసుకుని వెళ్ళిపోతే, ఇంటెడు పనీ ఎవరు చేసేట్టు? అలా అని పెద్దపిల్లకు పెళ్ళి చెయ్యకుండా, తన కూతుళ్ళిద్దరి పెళ్ళిళ్ళూ చేస్తే, ఊళ్ళోవాళ్ళు నానా మాటలూ అంటారు!

అందుకే సుబ్బరత్తమ్మ, ఊళ్ళో అడిగిన వాళ్ళకీ, అడగనివాళ్ళకీ, ''మా కృష్ణవేణి జాతకరీత్యా పెళ్ళయిన ఏడాదిలోగా కట్టుకున్నవాడు హరీ అంటాడట! ఇక, దాన్ని చేసుకోవడానికి ఎవరు ముందుకు వస్తారు,'' అంటూ లేని కళ్ళనీళ్ళు పమిట చెంగుతో అద్దుకునేది.

ఇలా ఉండగా, ఒక రోజు పొరుగూరు నుంచి, ఒక డెబ్భైఏళ్ళ ముసలాయన కృష్ణవేణిని చేసుకోవడానికి వచ్చాడు. ఆయన ఖళ్ళుఖళ్ళుమని దగ్గుతూ, ''నాకు జాతకాల పట్టింపులేదు. పిల్ల నాకు నచ్చింది,'' అన్నాడు.


ఆయనవెంట వచ్చిన రామస్వామి, సుబ్బరత్తమ్మను పక్కకు తీసుకువెళ్ళి, ''ఈ పెళ్ళి జరిపిస్తే అయ్యగారు మీకు రెండు లక్షలు ఇస్తాడు. పెళ్ళి ఖర్చుకూడా ఆయనే భరిస్తాడు,'' అన్నాడు.

''ఇకనేం, పదిరోజుల్లో ముహూర్తం పెట్టుకుందాం!'' అని ఆనందంగా వాళ్ళను సాగనంపింది సుబ్బరత్తమ్మ.

''జన్మంతా నేను పెళ్ళి మాట తలపెట్టకుండా, నీతోనే ఉండిపోతాను. నాకీ పెళ్ళి చెయ్యకు,'' అంటూ సుబ్బరత్తమ్మను చేతులు జోడించింది కృష్ణవేణి.

''ఇంకా నయం! నా కూతుళ్ళ పెళ్ళి ఘనంగా జరగాలంటే నువ్వీ పెళ్ళి చేసుకోక తప్పదు. వెధవవేషాలు వేస్తే వీపు చిట్లకొడతాను,'' అన్నది రత్తమ్మ కఠినంగా.

మాచిరాజు కామేశ్వరరావు



ఆ ముసలాడితో పెళ్ళికన్న చావడం మేలనిపించింది కృష్ణవేణికి. ఆ రాత్రి ఇంట్లో అందరూ నిద్రలో ఉండగా, కృష్ణవేణి ఇల్లొదిలి దాపులనే ఉన్న అడవిదారి పట్టింది.

శ్రావణమాసం కావడంతో, అంతకు ముందే కురిసిన భారీ వర్షాలవల్ల, దారి అంతా బురద బురదగా ఉన్నది. దారికి అటూ ఇటూ పెరిగిన ముళ్ళపొదల్లోంచి కీచురాళ్ళు చెవులు దిబ్బెళ్ళు పడేలా రొద చేస్తున్నాయి. కృష్ణవేణి ఇవేమీ పట్టించుకోకుండా చాలాదూరం నడిచి, కాళ్ళు నొప్పి పుట్టడంతో దారికి కొంచెం పెడగా ఉన్న, ఒక పాడు పడిన బావిగట్టు మీద కూర్చున్నది.

ఆ మరుక్షణం, "ఓహోహో! ఎవరీ చూడ చక్కని చిన్నది? ఎంత దుస్సాహసం! ఇంత రాత్రివేళ వచ్చి, మా సొంత బావిగట్టు మీద కూర్చోడమే," అంటూ, ఒక ఆడా, ఒక మగ దయ్యం పక్కనున్న చెట్టు కొమ్మపై నుంచి, కృష్ణవేణి ముందుకు దూకినై.

ఆమె వాటికేసి నిర్భయంగా చూస్తూ చిన్నగా నవ్వింది. ఇది చూసి దయ్యాలు ఆశ్చర్యపోతూ, "నీకు మా అతిభయంకరమైన రూపం చూస్తే గుండెలో దడ పుట్టడం లేదా?" అని ప్రశ్నించినై.

"చావడానికి ఇల్లొదిలిన వాళ్ళకు భయం, గుండెదడా ఏమిటి?" అంటూ కృష్ణవేణి మరొకసారి నవ్వింది.

దయ్యాలు ముఖముఖాలు చూసుకుని, "చావడానికి వచ్చావా? ఇంతకూ నీకొచ్చిన కష్టం ఏమిటి?" అని అడిగాయి.

కృష్ణవేణి వాటికి సవతితల్లి పెట్టే బాధల గురించి చెప్పి, "ఆ రోగిష్టి ముసలాడి చేత తాళి కట్టించుకోవడం, నాకిష్టంలేదు," అన్నది కళ్ళనీళ్ళతో.

"అయ్యో, ఇంత చక్కని ఆడబిడ్డకు ఎన్నెన్ని కష్టాలు!" అన్నది ఆడదయ్యం.

"అవును, ఈ ఆడకూతురికి మనం తప్పక సాయం చేయాలి," అన్నది మగదయ్యం.


తర్వాత దయ్యాలు రెండూ కూడబలుక్కుని, కృష్ణవేణితో, "విచారపడకు. నీ పెళ్ళి మహాభవిష్యన్న కుర్రాడితో జరిపిస్తాం. ఆ బాధ్యత మాది. ఐతే, మేం ఎవళ్ళతో ఏం మాట్లాడినా, నువ్వేమీ చెప్పకూడదు, సరా?" అని అడిగాయి.

సరేనన్నట్టు తలవూపింది, కృష్ణవేణి. ఆ వెంటనే దయ్యాలు మనుష్యరూపాలు ధరించి, అప్పటికప్పుడు సృష్టించిన ఒక

గ్రా ధు బండిలో నాలు గు వూ టలు సిర్ది, ''అవ్మూ్మలూ్లా క ష్ణివేణీ, బండిలో కూర్చో తల్లీ! వేు ం నీ తల్లిదం్రడ్రు లం, ఆ వూ ట వు ర వకు,'' అన్నాలు .

బండి బయ్యు ల్దేరి, వరదనీటితో ఉధ తంగా మ్మున్న ఒక వాగ్రు దగ్గర ఆగింది. వు రొక బండి కూడా అక్కడ ఉన్నది. య్యు వకుడొకడ్రు దాని పిక్కన పిచార్ల్ల చేస్తున్నాడ్రు . అంతలో బండి లోంచి వు గ్గుర్ర వు న్రు ష్రు లు దిగార్ర . వాళ్ళా య్యు వకుడితో వూ ట్లాడ్రు తు న్న తీర్రు చూ సీ, అతడి తంఢ్రీ, తల్లీ, చెల్లెలూ అని గ్రహిం చింది క ష్ణివేణి. దయ్యూ్యలు వాళ్ళతో వూ ట కలపిబోయే ంతలో య్యు వకుడి తండ్రి, ''వీ ప్రియూ ణం ఎక్కడికి? వూ ది తాళ్ళపాలెం. పాలవరంలో వూ అబ్బాయి శౌరికి వు ంచి సింబంధం మ్మున్నదని తెలిసీ బయ్యు ల్దేరాం. ల ́ల కట్నం ఇస్తావు ంటూ చాలా సింబం ధాలు వచ్చాయి . వూ శౌరికి ఏ అవ్మూ్మలూ నచ్చిందికాధ్రు ,'' అన్నాడ్రు .


''అలాగా!'' అంటూ దయ్యూ్యలు ఆశ్చర్య పోయూ రు . తర్వాత ఆడదయ్యు ్యం, ''వూ అవ్మూ్మయి క ష్ణివేణిదీ, వీ అబ్బాయి కొచ్చిన సివు స్యలాంటిదే. ఆమె అందచందాలు చూ సీ ఆసీస్తిపిర్రు లైన కొందర్రు య్యు వకులు దవ్మ్మిడీ కట్నం తీసి కోకుండా పేళ్ళాడతా వు ంటూ పచ్చారు. కాని, ఆమెకుఎవళ్ళూ నచ్చార్రు కాధ్రు . వాగ్రు అవతల బలు స్రు ల పాలెంలో పరగణాకే అందగాడైన యువకు డొకడ్రు న్నాడని తెలిసీ బయ్యు ల్దేరాం. దారికి అడ్డంగా ఆ వరదల వాగొకటి!'' అంటూ విసి క్కున్నది.



''కట్నం లేకుండా ఆడపిల్లను ఇంటి కోడలిగా తెచ్చుకునేంత అవూ య్యు కులింకా లోకంలో మ్మున్నారన్న వూ ట!'' అంటూ శౌరి తల్లి ఆశ్చర్యపొయి ంది.

ఈ సింభాషిణ అంతా విన్న శౌరి, తల్లి దం్రడ్రు ల వద్దకు వచ్చి చిన్న గొంతు తో ఏదో అన్నాడ్రు . వెంటనే అతడి తండ్రి, దయ్యూ్యలతో, ''వీ అవ్మూ్మయి అందచందాలేవి టో చూ స్తాం, కాస్తి బండి దిగవు నండి,'' అన్నాడ్రు .

తల్లీ క ష్ణివేణీ అంటూ దయ్యూ్యలు పిలవ గానే, క ష్ణివే ణి బండిదిగింది. ఆవె న్రు చూ స్తూనే శౌరి అబ్బురపాటు తో తలాడిం చాడ్రు . వెన్నెల వెలుగులో పుష్టిగా, అందంగా, ఆరోగ్యంగా మ్మున్న శౌరిని చూ సీ, క ష్ణివేణి సిగ్గుతో, తల పిక్కకు తిప్పుకున్నది. ఇది చూ సీన దయ్యూ్యలు రెండూ పట్టరాని ఉత్సా



హింతో, "ఆహా, ఇంతకాలానికి మా అమ్మాయి కృష్ణవేణి మెచ్చిన వరుడు దొరికాడు," అన్నారు.

"అమ్మాయి మెచ్చినంత మాత్రాన పెళ్ళి జరిగిపోతుందా! మా అబ్బాయి శౌరిబాబు సింగతేమిటి? వాడికి గొప్ప అందగత్తె భార్యగా రావాలని ఆశ. మాకు అడిగినకట్నం ఇవ్వాలి," అన్నది శౌరితల్లి.

శౌరి, కృష్ణవేణికేసి రెండడుగులు వేసి, "నాకు ఈ అమ్మాయి నచ్చింది," అన్నాడు తల్లిదండ్రులతో.

ఆ మరుక్షణం శౌరి తల్లి, "సరి సరి, కట్నం, అత్తగారి లాంఛనాల మాటేమిటి?" అన్నది కోపంగా.

"మరి ఆడబడుచు లాంఛనం సింగతో!" అన్నది శౌరి చెల్లెలు కీచుగొంతుతో.

"తెల్లవారితే భాద్రపదమాసం. మరో రెండు నెలల వరకూ ముహూర్తాలు లేవని మన ఊరి శాస్త్రులు గారు చెప్పారు గదా!" అన్నాడు శౌరి తల్లిదండ్రులతో.

"అయితే, ఆలస్యందేనికి? ముఖ్యమైన వాళ్ళం ఉన్నాం కదా? ఇప్పుడే ఆ తంతు జరిపిస్తే సరి," అన్నాయి దయ్యాలు పిడామడి పిడిపోతూ. "కట్నం డబ్బు కళ్ళబడితేనే పెళ్ళి," అన్నది శౌరి తల్లి నిష్కర్షగా.

దయ్యాలు మరుక్షణం బండిలోని నాలుగు మూటలందించి, వాటిలోని బంగారు కాసులు శౌరి తల్లికి చూపిస్తూ, "మీరడిగిన కట్నకానుకలేకాకుండా, ఊళ్ళోవారి విందు ఏర్పాటుకు కూడా సరిపడే సొమ్ము ఉంది," అన్నాయి.

ఆత్రంగా ఆ మూటలు తమ బండిలో సర్దేసుకుంది శౌరి తల్లి.

శౌరి, కృష్ణవేణి అప్పటికప్పుడు ఉంగరాలు మార్చుకున్నారు. ఈ తతంగం ముగిసేసరికి ఏరు తీసింది. తెల్లవారవస్తున్నది.

ఏటి కవతల కొండ మీద కనిపిస్తున్న ఆలయం కేసి చూస్తూ, "ముందుగా ఆ కోవెలలో దైవదర్శనం చేసుకుని మీ ఊరు వెళదాం," అన్నది శౌరితో కృష్ణవేణి.

"భార్యాభర్తలు వెళ్ళి దర్శనం చేసుకురండి. ఊళ్ళో విందు ఏర్పాట్లు చేయాలిగదా. మేమంతా తిరుగు ప్రయాణమవుతాం," అన్నాడు శౌరి తండ్రి.

"సరే, మేము మరో బాటగ బండిలో తిరిగి వస్తాం. మీరంతా బయలుదేరండి," అన్నాడు శౌరి. ఏటిలో ఇంకా మోకాలి లోతు నీళ్ళున్నాయి. కృష్ణవేణి చెయ్యి పట్టుకుని జాగ్రత్తగా

ఏర్ర దాటిప్తిన్నారు శౌరి. క ష్ణవేణికి భయ్య ంతో ముచ్చెమటలు పొస్తున్నాయి . త న పేళ్ళి చేసింది దయ్యాలని తెలిస్తే శౌరి ఏవ్య ం టాడో! ఏది ఏమైనా అసిలు సింగతికి ఇంకా దాచినట్టయి తే ప్రివూ దకరవు ని భావించి, "'వు ంచండి. నా పేళ్ళి చేసింది నా తల్లి తంద్రు లు కాదు ; దయ్యాలు ," అంటూ తన గు రించి దాచకుండా అంతా చెప్పేసింది క ష్ణవేణి.

అంతలో వెనక నుంచి పెద్దకోలాహలం వినిపించి, ఇద్దరూ వెనుదిరిగి చూ శారు .

"అంతా మోసం, దగా! బంగారు కాసు లంటూ ఇచ్చిన వూ టల్లో ఉన్నది బూ డిద, బొవు కలు !" అంటూ పేద్దగా అరు స్తూ ఆ వూ టల్లోని బూ డిదను కిందకు కువుమ్మరిస్తు న్నది శౌరితల్లి.


అది వింటూనే పిశాచాలు రెండూ శౌరి తల్లితో, "అవ్మూ, వూ కోడళ్ళ కట్నం తేలేదని వారిని రాచి రంపాన పేట్టాం. అందు కే చచ్చి ఇలా దయ్యాలైతిరు గు తు న్నాం. వీ రూ అలాంటి పాపానికి ఒడిగట్టి కాలం చెల్లాక వూ లాగా దయ్యాలు గా తిరు గు తారో, లేక కోడలితో ప్రిశాంతంగా గడు పుతారో వీ రే నిర్ణయి ంచు కోండి. అయి తే, కోడలి కేదైనా హాని తలపేట్టాలని చూ శారో, వు రిచిపోలేని గు ణపాఠం నేర్పగలవు న్న సింగతి వూ త్రం గు ర్తుంచు కోండి," అంటూ చెప్పిన దయ్యాల రూ పాల్లో గాలిలోకి లేచినై.

శౌరి తల్లిదండ్రు లూ , చెల్లెలూ భయ ంతో ఒక్క ఇణం వణికిపోయి , అవవూ న భారంతో తలవంచు కున్నారు .

"రూ పాల్లో వూ త్రవే వారు దయ్యాలు . అయి తే, పిరోపికార బు ద్ధి వారికి ఉంది. మీరేమో కట్నం కావాలన్న పిశాచబు ద్ధులతో అల్లాడు తు న్నారు , వీ కన్నా ఆ దయ్యాలు ఎంతో నయ ం," అంటూ శౌరి భార్యతో అక్కడికి వచ్చాడు .

"శౌరీ, వూ కు బు ద్ధి వచ్చింది. ఇక ఈ జన్మకు కట్నం ఊసేత్తం. వు వ్ముల్ని 'వు ంచు . వు హాలక్ష్మిలాంటి కోడలు వచ్చింది. వూ కింకేం కావాలి?" అన్నారు తల్లిదండ్రు లు .

వారిలో వచ్చిన వూ ర్పు కు శౌరి ఎంతో సింతోషిస్తూ , క ష్ణవేణి చేతు లను ఆప్యా యు ంగా పిట్టు కున్నాడు .



తేనెచుక్క తెచ్చిన ప్రమాదం

పూర్వకాలంలో, ప్రతిష్ఠాన నగరంలో ఒక బాటసారి నెత్తిపై తేనెకుండను పెట్టుకొని తిరుగుతున్నాడు. అతడు పరధ్యానంలో ఉండగా, పట్టు తప్పి ఆ కుండ నేల మీద పడింది. ఆ వెంటనే తేనెచుక్కను తాగడానికి ఒక తేనెటీగ వచ్చింది. దాన్ని మింగడానికి ఒక సాలీడు దాపురించింది. సాలీణ్ణి కబళించడానికి బల్లి అక్కడ సిద్ధమైంది. బల్లిని గుటుక్కున మింగడానికి, పిల్లి రానేవచ్చింది. దాంతో రాజసేవకుడి పెంపుడు కుక్క వచ్చి పిల్లిని భయపెట్టింది. ఆ దాపులోనున్న వర్తకుడి పెంపుడు పిల్లే ఆ పిల్లి. ఒకవేళ తన పెంపుడు పిల్లిని కాపాడుకునేందుకు వర్తకుడు, తన పెంపుడు కుక్కను చంపితే, అతని తల నరకడం కోసం, రాజసేవకుడు కత్తినెత్తాడు.

ఇంతలో సాలీడు, తేనెటీగను మింగేసింది. తరువాత బల్లి, సాలీడును తినేసింది. పిల్లి, బల్లిని గుటకాయ స్వాహా అంది. కుక్క, పిల్లి గొంతు కొరికింది. వర్తకుడు కోపంతో ఊగిపోతూ కర్రనెత్తి కుక్కను చంపాడు. అది చూసి రాజసేవకుడు ఉగ్రుడైపోయి కత్తినెత్తి వర్తకుడిని యమపురికి పంపించాడు. రక్తపుమడుగులో కొట్టుమిట్టాడుతున్న నీతివంతుడైన వర్తకుణ్ణి చూసి, ప్రజలందరూ కలిసి రాజసేవకుణ్ణి మట్టుబెట్టారు. ప్రజలకింత పొగరా? అని రాజు కళ్ళెర్రచేసి, ప్రజలపైకి సైన్యాన్ని పంపబోయాడు.

అప్పుడు మంత్రి, ''మహారాజా! ఇప్పటికే జరగకూడని ఎంతో రక్తపాతం జరిగిపోయింది. తేనెచుక్కపై తేనెటీగ వాలడం, దాన్ని సాలీడు మింగడం, సాలీడును బల్లి, బల్లిని పిల్లి మింగడం అంతా ప్రకృతి సహజం. అయితే, తన పిల్లిని చంపిందన్న ఆగ్రహంతో వర్తకుడు కుక్కను చంపాడు. తన కుక్కను చంపాడన్న కోపం కొద్దీ రాజసేవకుడు, వర్తకుణ్ణి వధించాడు. ప్రజలు వర్తకుడి మీది అభిమానం కొద్దీ, రాజసేవకుడి మీద పగ సాధించారు. ఇప్పుడు తమరు అదే ఆవేశంలో, ప్రజలందరి మీదకీ సైన్యాన్ని పంపడం ఎంతవరకు సమంజసమో ప్రశాంతంగా ఆలోచించండి. ఇంగిత జ్ఞానాన్ని కోల్పోయి సమతి మీరిన ఆగ్రహావేశాలే, అన్ని అరిష్టాలకూ మూలం అన్న సంగతి, తమకు తెలియంది కాదు!'' అన్నాడు.

రాజుకు, మంత్రి మాటల్లోని విజ్ఞత అర్థమైంది. దాంతో జరుగనున్న మరింత వినాశం ఆగిపోయింది.

– దేవరకొండ శేషగిరిరావు (వసుభాగుడి పంచతంత్రం కథ ఆధారంగా)





రాకాసిలోయ


14

[అరణ్యంలో కేశవుడూ వాళ్ళూ, బ్రహ్మదండి మంత్రి తన అంగరక్షకులతో రావటం కనిపించింది. వాళ్ళు, కేశవుడి తండ్రి సలహా ప్రకారం, బ్రహ్మదండి మంత్రిని చెట్టు కొమ్మకు వేలాడదీసి, వాళ్ళ గుర్రాలను ఎక్కి పారిపోసాగారు. పల్లె ప్రజలు వెంబడించారు. ఒక కోయకులపెద్ద వాళ్ళకు అభయం ఇచ్చి, వాళ్ళను ఒక రహస్యప్రదేశానికి తీసుకుపోసాగాడు. తరవాత-]

కేశవుడూ, జయమల్లూ, ముసలివాడూ, కోయనాయకుడి వెంట దారీ డొంకా లేని మహారణ్యంలో పడి ఒక గంటకాలం నడిచారు. అంతా అంధకారం; కన్ను పొడుచుకున్నా కానరాని చీకటి. తామెవరో నిజం తెలిస్తే, ఈ కోయవాళ్ళు తమను రాజభటులకు అప్పగిస్తారేమోనన్న అనుమానం ముసలివాణ్ణీ, తతిమ్మా ఇద్దర్నీ బాధించసాగింది. ప్రస్తుతానికి బ్రహ్మదండి నుంచి ప్రమాదం తప్పింది కనక, తాము గుర్రాలెక్కి పారిపోవటం క్షేమమేమో అన్న ఆలోచన ముసలివాడికి కలిగింది.

ఈ ఆలోచన రహస్యంగా కేశవుడికీ, జయమల్లుకూ చెప్పాడు ముసలివాడు. కాని, వాళ్ళు దానికి ఒప్పుకోలేదు. చీకట్లో తామెటుపోతున్నదీ తెలుసుకోకుండా, పారిపోవటం ప్రారంభిస్తే, తాము తిరిగి బ్రహ్మమిత్ర నగర పరిసరాలకే వెళ్ళే అవకాశం వున్నదనీ, అప్పుడు తమకు తప్పక ప్రమాదం కలుగుతుందనీ వాళ్ళు అన్నారు.

అందరికన్న ముందు నడుస్తున్న కోయకుల పెద్ద, ఒక మహావృక్షం కింద ఆగి, తన చేతనున్న ఈటెతో, దాని బోదె మీద మూడు




సార్లు గట్టిగా కొట్టాడు. ఆ వెంటనే, చెట్ల చాటు వ్రు ంచి, ''ఆగండి! ఎవర్రు ?'' అన్న ప్రిశ్న భీకరంగా వినిపించింది.

కోయ్రు నాయ్రు కుడ్రు ఈటెను పైకెత్తి, ''గడే జంగ్, గడేజంగ్!'' అంటూ రెండుసార్లు బిగ్గరగా అరిచాడ్రు . వ్రు ర్రు ˊణంలో ఇద్దర్రు కోయ్రు య్రు వకుల్రు అక్కడికి పరిగెత్తుకుంటూ వచ్చి, ''జంగ్ దొరా, ఏం సేలమా?'' అంటూ తలల్రు వంచి నిలబడ్డార్రు .

''వీళ్ళ్రు వ్రు గ్నర్రూ బాటసార్రు ల్రు . బంది పోట్ల వ్రు ంచి పారిపొల్రు వచ్చి, వ్రు న ర ˊణ కోరినవాళ్ళ్రు. వీళ్ళన్రు తెల్లవారే వరకూ కాపాడ వలసిన బాధ్యత వ్రు నది. పోతే, వ్రు న వాళ్ళలో పిదీ పన్నెండు మందిని, గూబమాను పక్కన మన్రు పిల్లెకు పంపి, అక్కడ వ్రు నవాళ్ళకూ, ఆ పిల్లెలోని ధ్రు ర్మార్గులకూ జర్రు గ్రు తు న్న పోర్రు ఏవ్రు ఖ్రు ందో తెల్రు స్రు కు రావాలి,'' అన్నాడ్రు గడేజంగ్.

తవ్రు నాయ్రు కుడి ఆజ్ఞకాగానే య్రు వకుల్లో ఒకడ్రు చెట్ల వెనక్కు పరిగెత్తాడు. రెండవవాడు కేశవ్రుణ్ణీ, జయ్రు వ్రు ల్లన్రూ , వ్రు సిలివాణ్ణీవెంట బెట్టు కుని, దాపిఖనే మన్రు కొండగ్రు హల కేసీ బయ్రు ల్రు దేరాడ్రు . కేశవ్రుడ్రూ , అతడి అన్రు చర్రు ల్రూ , చెట్టు చేమలతో దట్టంగా కప్పబడిన ఒకకొండ గ్రు హలో చేరి, కోయ్రు య్రు వకుడిచ్చిన, పెళ్ళ్రా ఫలాల్రూ , కాల్చిన లేడి వ్రూ ంసవ్రూ త ప్తిగా తింట్రూ ండగా, అక్కడ గ్రూ బవ్రూ న్రు పిల్లె చేరిన బ్రహ్మదండి వ్రూ ంత్రికుడ్రు , ఆకలితో, అవవ్రూ నంతో కడ్రు పిఖగ్గ వ్రు ంట్రూ ండగా, పిల్లెవాస్రు ల్ని నోటికి వచ్చినట్టల్లా ధ్రు ర్భాషిలాడ్రు తు న్నాడ్రు .

''రాజద్రోహ్రు లకు పిల్లెలో ఆశ్రయ్రు ం ఇవ్వటవే గాక, రాజద్రూ తలన్రు చరాబంధ్రు కు వాళ్ళన్రు అరణ్య వ్రూ ర్గంలో కాపిలాపేడతారా? ఈ వ్రు హాపిరాధానికి పిల్లెలోని పిన్నా, పెద్దా; ఆడా, వ్రు గా అందర్నీ– ˊణాలవ్రు ద భస్మీం చేయ్రు గలన్రు ! ఆం హ్రూ ం ఫట ఘట...కాల భైర్రవా...'' అంట్రూ బ్రహ్మదండి వ్రు ంత్రం జపించేంతలో, కేకల్రు పేడ్రు త్రూ కొందర్రు అరణ్యం వైపునుంచి, పల్లెలోకి రాసాగారు. వాళ్ళ చేత్రు ల్లో మన్రు కాగడాల వెలుగ్రు లో, ఆ వచ్చేవాళ్ళల్లో కొందర్రు కుంట్రు త్రూ మాడటం, వ్రు రికొందర్రు గాయ్రు పిడిన తవ్రు అన్రు చర్రు ల్ని మోసుకురావటం కనిపించింది. ''రాజద్రోహ్రు లెక్కడ?'' అంట్రూ బ్రహ్మదండి కేకల్రు పేట్టాడ్రు . అతడి అంగర ˊకుల్యెన జితవర్మా, శక్తివర్మల్రూ , కొందర్రు పిల్లెవాస్రు ల్రూ వాళ్ళకేసీ



పిరిగెత్తార్రు. కాని, అ వస్తున్న వాళ్ళందర్రూ పిల్లె య్యు వకులే. వాళ్ళందరి వ్రు ఖాలవ్రీ దా భయ్య భీవ్రు లు తాండవిస్తున్నవి. వాళ్ళల్లో దాదాపిూగాయ్య పిడనివాడంట్రూ ఒకడ్రూ లేడ్రు.

''అ రాజద్రోహ్రు లు పారిపొయ్రూ రా?'' అని అడిగార్రు జితవర్మా, శక్తివర్మలు.

''ఉత్తినే పారిపోవటం కాడ్రు, వ్రూ వ్రీ దికి కోయ్య విలు కాళ్ళను పంపికంచేసీ వ్రు రీ పారి పొయ్రూ ర్రు. వ్రూ వాళ్ళల్లో కొందర్రు చచ్చార్రు కూడా. అర్ధ రాజ్యానికి వేల్ను ద ణ్ణాలు!'' అన్నార్రు పిల్లెయ్యు వకులు.

ఇంతలో బ్రహ్మదండి అక్కడికి వచ్చాడ్రు. అతడికి వ్రూ ర్రు వేషాల్లో మన్న కేశవ్రూ, జయ్య వ్రు ల్లా, వ్రు సిలివాడ్రూ దొరక్కుండా పారి పొయ్రూ రని అర్థమైంది. అతడిక్కలిగిన కోపం అంతా ఇంతా కాడ్రు. ''వ్రీ పిల్లెవాసి లంతా, ఇంత చచ్చువెధవలని నాకు తెలియదు. ఇంతవ్రు ంది మూడి, వ్రు గ్గ రంటే వ్రు గ్గ ర్రు రాజద్రోహ్రు ల్ని ప్రాణాలతో పారిపోనిస్తారా! సిరే, జితా, శక్తీ! మీరు వెంటనే వెళ్ళి మహా రాజులు ంగారితో, వ్రు హారాజగ్రు ర్రు శ్రేష్ఠి లతో ఇక్కడ జరిగిన బీభత్సం సంగతి చెప్పండి. అ రాజద్రోహ్రు ల్ని వ్రు ట్టు పేట్టకపోతే, వ్రు నం వింధ్యారణ్యాలకు వెళ్ళే లోపలే హతం అల్ను పొతాం,'' అన్నాడ్రు.

జితవర్మా, శక్తివర్మలు వ్రు ఖవ్రు ఖాలు చూ సు కున్నార్రు. ఇద్దరికీ ప్రాణభయ్య ం పిట్టుకున్నది. బ్రహ్మిపురనగరం చేరే లోపల, వ్రు హారణ్యంలో అ రాజద్రోహ్రు లు తవ్రు న్రు దొరక పిూచ్చుకుంటే ఏవ్రు కాను? వాళ్ళ వ్రు నసు ల్లోని భావాలు గ్రహించినవాడిలా బ్రహ్మదండి పేద్దగా హ్రు ంకరించి, ''వ్రీ రా నాకు అంగరక్షకులు! వ్రీ లాంటి వారిని నవ్రు ్మకుని వింధ్యారణ్యాలకు పొవటం అంటే, కోరి ప్రాణగండం తెచ్చుకున్నట్టే!'' అన్నాడ్రు.

''అది కాడ్రు, బ్రహ్మదండీ! ఈ రాత్రికి రాత్రేవెళ్ళి రాజగ్రు ర్రు వ్రుతో, ఈసింగతి చెప్పిటం అంత అవసిరవ్రు ంటావా?'' అన్నాడ్రు జితవర్మ మెల్లగా.

''అవసిరవ్రూ! ఎండ్రు క్కాడ్రు? అ ద్రోహ్రు ల్ని విచ్చలవిడిగా సించరించనిస్తు, వ్రు నం వింధ్యా రణ్యాలకు ఎలా చేరగలం? వాళ్ళ వ్రు న గ్రు రాలను కూడా అపిహరించార్రు గదా! రాజగ్రు ర్రు శిరోవ్రు ణికి అంతా తెలిస్తే, అయ్రు న సైనికులను పంపి, వాళ్ళను వేటాడించగ

లదు గదా? అదెంత త్వరగా జరిగితే, మన కంత ేవుం గదా?'' అన్నాడు బ్రహ్మదండి.

జితవర్మా, శక్తివర్మలు పిల్లవాస్ని ల్లో పిది వుందిని ధనాశ చూపి, తమకు తోడుగా వెంట బెట్టు కుని, బ్రహ్మపురం కేసీ బయ్య లు దేరార్ర. వాళ్ళ ్ళ అలా కొంచెం దూరం వెళ్ళారో లేదో, వూంత్రికుడు పరిగెత్తి జితవర్మ భుజం పట్టు కుని దూరంగా లాక్కుపోర్ళు, ''జితా! న్ర వ్వ, శక్తీ కూడా వెళితే, ఈ పల్లెలో నేను ఒంటరి గాణ్ణిల్ని పోతాన్ర. ఈ దు ర్మార్గుల్లో ఎవడో ఒకడ్ర నా గొంత్ర కోస్తే, నా గతేంకాన్ర? న్ర వ్వా ఇక్కడేవుండ్ర. శక్తి నగరానికి వెళతాడు,'' అన్నాడు. జిత శక్తివర్మలు కూడ బల్ర క్కు న్నార్ర. జితవర్మ, బ్రహ్మదండితో పాట్ర పిల్లెలో ఉండేంద్ర కు అంగీకరించాడ్ర. పిది వుంది పిల్లవాస్ని ల్ని ఆసిరాగా పేట్టు కుని బయ్య లు దేరిన శక్తివర్మ స్వా ర్యోదయ్యం అవుతూ ండగా బ్రహ్మపురం చేరి, రాజగ్ర ర్ర మాటర్శనం చేసు కున్నాడ్ర.

జరిగినదానికి చిలవల్రా పిలవల్రా అల్లి అతడ్ర చెప్పినదంతా రాజగురువు సావధా నంగా విని, ''మొత్తం మీద ఆ ముగ్గరూ నా ప్రయ్ర త్నాలకు విఘ్నం కలిగించేలా వున్నార్ర,'' అని స్వగతంలా అన్ర కుని, సేనానాయ్ర కుడి కోసం కబు ర్ర చేశాడ్ర.

కొద్దిసేపిటి తరవాత సేనానాయ్ర కుడ్ర రాగానే, రాజగ్ర ర్ర మాఅరణ్యంలో బ్రహ్మదండి వూంత్రికుడికి కాస్తిలో ప్రాణగండం తప్పిన వైనం చెప్పి, ''ఆ వు గ్గుర్ర ద్రోహ్ర ల్రా ఇంకా వు న రాజ్య సిరిహద్ర ల్లోనే వున్నారని తేలిపో ర్ళుంది. న్ర వ్వా, సైనికులన్ర జట్లు జట్లు గా పింపీ, అరణ్యం, కొండల్రా గాలించి వాళ్ళన్ర పిట్టుకోవాలి. సిరిహద్ర కాపిలావాళ్ళకు కూడా హెచ్చరిక పింపిూఆ ద్రోహ్ర లిప్పిడ్ర ''త్రియ్ర




యు వకుల్లా వేషాలు వేసు కుని మన్నారు. ముసిలివాడు దండ కమండలాలు పెట్టి, కపట సన్యాసిం నటిస్తున్నాడు," అన్నాడు.

సేనానాయకుడు రాజగృహం దగ్గిర సేలమతీసుకుని వెళ్ళి, ఒకటిరెండు గంటల కాలం గడిచీ గడవక ముందే, సైనికులను పదీ ఇరవైమంది చొప్పున జట్లుజట్లుగా విభజించి, అరణ్య ప్రదేశాలన్నీ గాలించేందుకు పంపాడు. తరవాత, తను ఒక పాతిక మంది మెరికల్లాంటి సైనికులతో స్వయంగా రాజద్రోహులను పట్టుకునేందుకు బయలుదేరాడు.

సరిగ్గా మిట్టమధ్యాహ్న సమయం. ఆకాశ మధ్యం నుంచి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నా, అరణ్యంలో దట్టంగా పెరిగిమన్న చెట్ల కింద చల్లగా మన్నది. ఆ కిందటి రాత్రి తాము గడిపిన గుహిలో నుంచి బయటికి వచ్చి కేశమన్నా, జయమల్లా, ముసిలివాడూ - గుహ ముందున్న చెట్ల కింద కూర్చున్నారు. వాళ్ళ కెదురుగా పులిచర్మాలు పరిచిన ఒక ఎత్తయిన వెతం మీద గడేజంగ్ కూర్చుని మన్నాడు. కేశమన్నా వాళ్ళ తమ ప్రయాణాన్ని గురించి గడేజంగ్‌తో మాట్లాడుతున్నారు.

హఠాత్తుగా ఇద్దరు కోయ యువకులు చెట్ల చాటు నుంచి బాణాల్లా దూసుకువచ్చి, తమ నాయకుడి ముందు రొప్పుతూ నిలబడ్డారు. గడేజంగ్, ఆశ్చర్యంగా వాళ్ళ కేసీ చూస్తూ, "ఏం జరిగింది?" అని ఆదుర్దాగా వాళ్ళను ప్రశ్నించాడు.

ఆ యువకులు కేశమన్నా, జయమల్లల కేసీ ఓ తటికాలం అనుమానంగా చూసీ,



"జంగ్‌దొరా! చాలా ముఖ్యమైన రహస్యం. ఇప్పుడే తెలిసింది. మీరు కాస్త అవతలికి రండి, చెపుతాం," అన్నారు.

గడేజంగ్ వెతం మీది నుంచి లేచి వాళ్ళ వెంట కాస్త దూరం నడిచి ఆగాడు. యువకుల్లో ఒకడు చిన్నగొంతుతో తమ నాయకుడికి ఏమో చెప్పసాగాడు. గడేజంగ్ కొద్దిసేపు విని, తలపక్కకు తిప్పి, కేశమన్నా అతడి అనుచరుల కేసీ ఆశ్చర్యంగా చూసీ, తల పంకిస్తూ వాళ్ళ కేసీ రాసాగాడు.

తమ కేదో అనుకోని ప్రమాదం రానున్నదని కేశమన్న భావించాడు. జయమల్లా, ముసిలివాడూ ఒకేసారి ఒరలోమన్న తమ కత్తుల మీదికి చేతులు పోనిచ్చారు. ఇదంతా గమనిస్తున్న గడేజంగ్ చిరునవ్వు నవ్వుతూ వాళ్ళను సమీపించి, "మీ ధైర్యసాహసాలు చెప్పుకో

దగినవి. కాని, వీ రహాస్యం బయు ట పిడి పొల్పు ంది. బ్రహ్మామిుత సైనికులు వీ కోసం అరణ్యం అంతా గాలిస్తున్నార్తు. సిరిహిద్ధు కాపిలావాళ్ళకు కూడా హెచ్చరిక వెళ్ళింది. వీ రు ˘త్రియు లూ కాధు, వూ వ్యూ లు ప్రియూ ణీకులూ కాధు. రాజుతో వైరం తెచ్చు కున్నవాళ్ళ!'' అన్నాధు.

''అర్ధరాజ్యానికి ఆశించి, నీ ర˘ణ కోరిన వాళ్ళన్ను, సైనికులకు అప్పగించబోతు న్నావా, గడేజంగ్?'' అన్నాధు కేశమ్మాు.


గడేజంగ్ పొట్టచెక్కలయ్యేలా నవ్వుతూ, పెతం మీది నుంచి వెల్లకిలా కిందబడి, లేచి, ''అర్ధరాజ్యం కాదు, మొత్తం బ్రహ్మామిుత రాజ్యం ఇచ్చినా నేను తీసుకోను. నాకెందుకు రాజ్యం? ఈ వు హారణ్యవే నా రాజ్యం. నా కులమిుతాళ్ళూ, ఇక్కడ తిరిగే సాధు, క్రూర వు గాల్లూ నా పౌరులు. మీరు వెంటనే కోయు వేషాలు వేస్పు కోండి. నా అను చరు లు వి వ్మల్ని పి రౌతంగా సిరిహిద్ధు దాటిస్తార్ర,'' అన్నాధు.


ఆ వూ టలతో కేశమ్మకీ, జయు వు ల్లకూ, వు సిలివాడికీ కలిగిన ఆనందం అంతా ఇంతా కాధు. వాళ్ళు గడేజంగ్‌కు ఒకటికి రెండు సార్లు తవు క తజ్ఞత తెలియు పిరిచార్రు. గడేజంగ్ అను చరు లు తెచ్చి ఇచ్చిన లేడి చర్మాలు కట్టుకుని, తలల్లో పి ి ఈకలు ధరించి, తవు ధు స్తుల్ని వ్యూ టలు గా కట్టి భు జాల వీ ద వేస్పు కుని ప్రియూ ణసిన్నాహి వు య్యా ్యర్రు.

గడేజంగ్, కోయు య్ను వకులిద్దర్నీ పీలిచి వాళ్ళతో, ''వు ంధు ఆ వ్యూ త్ర గ్ర్రాలన్నూ అరణ్యంలోకి తరిమెయ్యండి. తరవాత నా వి త్రు లు ఈ ముగ్గుర్నీ అడ్డదారి వెంట తీస్పు కుపొల్పు, రాజ్యసిరిహిద్ధు లు దాటిం చండి. ఆ ప్రియు త్నంలో సిరిహి ద్ధు కాపిలా వాళ్ళతో పొర్రు తప్పికపోతే, వు ంధు ప్రాణాల ర్పించవలసీనవాళ్ళ, వీ ఇద్దర్ర,'' అన్నాధ్ర.

˘ణాలవీ ద గ్ర్రాలు వ్యూ త్రూ అరణ్యం లోపిలికి తరమబడినై. కోయుయువకుల్లో ఒకధు ముందూ, ఒకడు వెనకా నడవగా, కోయు ల్లా వేషాలు వూ ర్చుకున్న కేశమ్మూ, వు సిలివాధూ, జయు వు ల్లా - బ్రహ్మామిుత రాజ్య సిరిహిద్ధుల్ని దాటి పొయ్యే ందు కు బయు లు దేరార్రు. (ఇంకావుంది)




బేతాళ కథలు
ఖడ్గమహిమ!
పట్టు వదలని విక్రమార్కుడు
చెట్టువద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపై
నుంచి శవాన్ని దించి భుజాన వేసు
కుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం
కేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని
బేతాళుడు, "రాజా, అలౌకికశక్తులూ,
ప్రాణులకు హాని కలిగిస్తూ జీవించడమే
నైజంగాగల విషసర్పాల్లాంటి జీవాలూ
విచ్చలవిడిగా సంచరించే, ఈ భయం
కర శ్మశానంలో, రాత్రివేళ నిర్భయంగా
కార్యసాధనకు పూనుకున్న నిన్ను,
ధీరాతి ధీరుడవని ప్రశంసించక
తప్పదు. నీ ధైర్యసాహసాలు
అద్భుతం. ఆశించిన లక్ష్యాన్ని
సాధించేందుకు నీలాగే కఠిన
శ్రమలకోర్చిన శశికాంతుడనే
గ్రామీణ యువకుడి కథ చెబు



తాను, శ్రమ తెలియకుండా, విను," అంటూ ఇలా చెప్పసాగాడు:


పూర్వం కనకవరం అనే గ్రామంలో శశికాంతుడనే యువకుడుండేవాడు. అతడు అనేక విద్యలు నేర్చినవాడు. ముఖ్యంగా ఖడ్గ విద్యలో అతణ్ణి మించిన వాళ్ళు ఆ చుట్టుపక్కల మరెవ్వరూలేరు. అతడి తండ్రి పేరుమోసిన వ్యాపారి. దురదృష్టవశాత్తూ ఆయనా, భార్యా ఒక ఓడ ప్రమాదంలో మరణించారు. వాళ్ళు మిగిల్చిపోయిన ధనాన్ని శశికాంతుడు, మరికొందరు వ్యాపారులతో కలిసీ, వ్యాపారంలో పెట్టుబడి పెట్టాడు. ఐతే, వ్యాపారంలో ఏమాత్రం అనుభవం లేని అతణ్ణి, ఆ వర్తకులు మోసగించి కట్టుబట్టలతో మిగిల్చారు.

ఈ దుర్భరపరిస్థితుల్లో, జయానందుడనే పక్క గ్రామం మిత్రుడు శశికాంతుణ్ణి చూడ వచ్చి, "శశికాంతా! నీ ఖడ్గవిద్యలో అసాధారణమైన శక్తివుంది. ఈ గ్రామానికే పరిమితమైతే ఆ విద్యలో రాణించలేవు. బయల్దేరి మన రాజధాని కరివీరపురం వెళ్ళు. అక్కడ జరగనున్న విజయదశమి పోటీలలో పాల్గొని, నీ ఖడ్గవిద్యానైపుణ్యం చూపావంటే తప్పక రాజాస్థానంలో ఉద్యోగం దొరుకుతుంది," అని అతణ్ణి ప్రోత్సహించాడు.

జయానందుడిచ్చిన సలహాకు చాలా సంతోషించిన శశికాంతుడు, ఆ మర్నాటి ఉదయమే కరివీరపురానికి ప్రయాణమయ్యాడు. అతడు మార్గమధ్యంలో ఉన్న అరణ్యం చేరి, ఎండతాపానికి ఓర్చలేక దారి పక్కనే ఉన్న ఒక చెట్టు నీడకు పోయి కూర్చోబోయేంతలో, దాపులనున్న పొదల నుంచి, "పులి! పులి! రక్షించండి," అన్న కేక వినిపించింది.

శశికాంతుడు చప్పున ఒరలో నుంచి కత్తి లాగి అటుకేసి వెళ్ళాడు. పులి, ఒక ముని మీద దాడి చేయబోతున్నది. శశికాంతుడు, మునికీ, పులికీ మధ్యగా దూకి, కత్తితో పులి తలమీద బలంగా కొట్టాడు. ఆ దెబ్బకు పులి కింద పడిందికాని, కత్తి శశికాంతుడి చేతి నుంచి జారిపోయింది.

అంతలో పులి పెద్దగా గాండ్రిస్తూ లేచింది. శశికాంతుడు ఎగిరి పులి డొక్కలో గట్టిగా తన్నాడు. పులి పక్కకు ఒరిగి మళ్ళీ దాడి చేయడానికి ముందుకు ఉరకబోయేంతలో అతడు, పులి వెనుక కాళ్ళను ఒడిసి పట్టుకుని విరిచాడు. అంతే! పులి నేలబడి గిలగిలా తన్నుకోసాగింది.



ఇదంతా గవు నిస్తున్న వు ని, శశికాంతు డితో, "ఓర్యూ , వీరయు వకా! న మ్యా గొప్ప సాహిసీవి. నీవంటి నిస్వార్ధ దయా పిరు ల్యెన వీర్యు లు చాలా అరు ధు గా ఉంటార్యు . నేనీ ప్రాంతం వదిలి హీవూ లయా లకు పోదలి చాను ," అంటూ అంధు బాటు లో మన్ను పోద ను ంచి ఒక కత్తి తీసీ, "ఇది వు ీ వావు గల ఖడ్గం. అట్లని ధు స్సాహిసానికి పై న కోకు. నీలో ధైర్యసాహసం, ఖడ్గచాలనంలో నేర్పూ మన్నప్పిడే ఇది నీకు సాయు పిడు తు ంది!" అని ఖడ్గాన్ని శశికాంతు డికిచ్చాడు .


శశికాంతు డు , వు నికి పాదాభివందనం చేసీ, అక్కడి న ుంచి తన ప్రియా ణాన్ని కొన సాగించాడు . చీకటి పిడు తు న్న వేళ నగరం చేరి, ఒక పై టకూళ్ళ ఇంట వసితి ఏర్పాటు చేసి కున్నాడు . ఆ వు రసిటి రోజు విజయు దశవి ఉత్సవాలు ప్రారంభమయినై. రాజు గారి దగ్గరి బంధు మాచక్రధరు డనే వాడు కత్తియు ద్ధంలో పాల్గొన్నవాళ్ళందర్నీ ఓడిం చాడు . ఇందు కు రాజు చాలా సింతోషించి, అతడికి ఖడ్గవీరు డు అన్న బిరు దు ప్రిదానం చేయు బోతు న్నంతలో శశికాంతు డు , "వు హా రాజా! ాపి ంచండి. నేనీ పోటీలకు కొంత ఆలస్యంగా వచ్చాను ," అంటూ ఖడ్గాన్ని ఒరలో నుంచి లాగిపైకెత్తాడు.

ఇది చూ స్తానే చక్రధరు డు ఉగ్ర డైపోతూ , "ఎవ్వడితగాడు ? పిల్లెవాసీలా మన్నాడు . కత్తి యు ద్ధంలో నా అంతటివాడితో పోటీయా ! ఒకవేళ నేను ఓడటవే జరిగితే, ఆ ాణవే రాజ్యం వదిలిపోతాను ," అంటూ ఒరన ుంచి చర్రు న కత్తిలాగాడు .

పోటీలు చూ డువచ్చిన జనం ఉత్సాహింగా చప్పిట్లు చరిచారు . రాజు పిక్కనే కూర్చుని మన్న ఆయన ఏకైక పుత్రిక మణికర్ణిక మంద హాసిం చేసీంది. కత్తియు ద్ధం ప్రారంభమైంది. చక్రధరు డి కత్తి విసి రు లను శశికాంతు డు సి నాయూ సింగా తిప్పికొట్టడవే గాక, ఒక్క పామగంట కాలం గడిచేలోగా అతణ్ణి చిత్తుగా ఓడించి ఖడ్గాన్ని కళ్ళకద్దు కున్నాడు .

ఎవర్రూ ఊహించని శశికాంతు డి విజయు ం గ్రా ాకులతో పాటు రాజునూ , రాకువూ రి వు ణికర్ణికనూ చాలా ఆశ్చర్య పిరిచింది. చేసీన ప్రితిజ్ఞ ప్రకారం చక్రధరుడు వెంటనే విజయ దశవి ఉత్సవాలన్ని విడిచి వెళ్ళిపోయాడు.

అనాటి వరకూ ఖడ్గనైపు ణ్యంలో సాటిలేని వే టిగా ప్రిసీద్ధిగల రాజుగారి బంధు వూ సావూ న్య యు వకుడి చేతిలో ఓడిపోవడం



చూసిన జనం, శశికాంతుణ్ణి మెచ్చుకుంటూ ఉత్సాహంగా చప్పట్లు చరిచారు.

రాజు, జనం చేసు కోలాహలం మధ్య, శశికాంతుడికి ఖడ్గవీరుడన్న బిరుదు ప్రదానం చేసి, అతణ్ణి ఆ సాయంత్రం ఉద్యానవనంలో తనను కలవవలసిందిగా ఆహ్వానించాడు.

రాజు, మహారాణి మణికర్ణిక, ప్రధాన మంత్రి, ఆస్థాన పండితుడు భవనం చేరాక, రాజు మంత్రితో, "చక్కని అంగసౌష్ఠవం, వర్చస్సుగల ఈ శశికాంతుడు, ఏదో మారుమూల గ్రామం నుంచి పోటీలకు వచ్చాననంటున్నాడు. ఇతడేమైనా విద్యాగంధం కలవాడేనా అన్న సంశయం కలుగుతున్నది!" అన్నాడు.

దానికి మంత్రి, "మహారాజా! కొత్తగా నగరానికి వచ్చి పై టకూటి ఇండ్లూ, సత్రాల్లో విడిది చేసు వాళ్ళ గురించి, మన గూఢచారులు అన్ని వివరాలూ సేకరిస్తారు గదా. ఈ శశికాంతుడు ఒకనాటి సంపన్నకుటుంబంవాడే, కాని కాలవశాన చితికిపోవడంతో, తన ఖడ్గవిద్యాకౌశలాన్ని ప్రదర్శించి, మన ఆస్థానంలో ఉద్యోగం సంపాయించేందుకు వచ్చాడు. ఇతర విద్యల్లో కూడా ఆరితేరినవాడని కూడా తెలిసింది," అన్నాడు.

ఇది విన్న రాకుమారి చిరునవ్వునవ్వుతూ, ఆస్థాన పండితుడికేసి చూసింది. ఆయన ఆశీర్వదిస్తున్నట్టు చేయి పైకెత్తాడు.

కత్తియుద్ధంలో అందర్నీ ఓడించినవాణ్ణి, రాకుమారి వివాహమాడుతుందని రాజు ముందుగా ప్రకటించాడు. ఈ పోటీల్లో తప్పక తన బంధువు చక్రధరుడు విజయుడవుతాడని ఆయన నమ్మకం! అయితే, ఇప్పుడు జరిగింది ఆయన ఏమాత్రం ఊహించనిది.

ఆ సాయంత్రం రాజూ, మహారాణీ, మంత్రీ, శశికాంతుడూ, ఆస్థానపండితుడూ ఉద్యానవనంలో సమావేశమైవుండగా, గూఢచారుల నాయకుడు అక్కడికి వచ్చి, అందరికీ నమస్కరించి రాజుతో, "మహారాజా! చక్రధరుడు రాజ్య సరిహద్దు ప్రాంతాలకు చేరి, తిరుగుబాటుకు జనాన్ని కూడగట్టుకోవాలని యత్నిస్తున్నాడు. శశికాంతుడు, ఒకానొక తాంత్రికుడు ప్రసాదించిన మహిమగల కత్తి కారణంగానే, తనను కత్తియుద్ధంలో ఓడించాడనీ, అలాంటి వాడు కాబోయే మహారాణి అయిన మణికర్ణికను వివాహమాడేందుకు యోగ్యుడుకాడనీ ప్రచారం చేస్తూ, తిరుగుబాటుకు జనాన్ని కూడగట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాడు," అని చెప్పాడు. ఇది వింటూనే

రాజు ఆశ్చర్యపోయి, "నా సొంత బంధువే రాజద్రోహానికి ఒడిగట్టడమా!" అన్నాడు.

అందుకు ఆస్థాన పండితుడు మందహాసం చేస్తూ, "మహారాజా! అతడు చేస్తున్న దుష్ప్రచారం మనకు కీడు కాక, మేలే కలిగిస్తుంది. అందులో సందేహం లేదు. కానున్న మహారాణి భర్త వద్ద మహిమ గల ఖడ్గం ఉన్నదంటే- ఇరుగు పొరుగు శత్రు రాజులు మనరాజ్యం కేసి కన్నెత్తి కూడా చూడలేరు," అని, యువరాణీ, శశికాంతులను, "నేచెప్పింది అర్థమైనట్లేనా?" అని అడిగాడు.

ఇద్దరూ ఆనందంగా తలలూపారు.

బేతాళుడు ఈ కథ చెప్పి "రాజా, ఆస్థాన పండితుడన్న దాంట్లో ఏదో యుక్తి, చమత్కారం తప్పి, వాస్తవం ఉన్నట్టు కనబడడం లేదు కదా? శశికాంతుడి ఖడ్గం మహిమ గలదన్న విషయం చక్రధరుడికి ఎలా తెలుసు? ఈ సందేహాలకు సమాధానం తెలిసీ కూడా చెప్పకపోయావో నీ తల పగిలిపోతుంది," అన్నాడు.

దానికి విక్రమార్కుడు, "ఆస్థాన పండితుడన్న దాంట్లో యుక్తీ, చమత్కారాలకు మించిన వాస్తవం కూడా ఉన్నది! ఓడటమే జరిగితే రాజ్యం వదిలి పోతానని మొదట బీరాలు పలికిన చక్రధరుడు, తీరా ఓడిపోయాక ఓటమిని భరించలేక, శశికాంతుడి ఖడ్గానికిగల మహిమ వల్లనే తను ఓడిపోయానని ప్రచారం చేస్తూ, తప్తి పొందడానికి యత్నించాడు. అది నిజమైన వీరుడి లక్షణం కాదు. పైగా, స్వార్థం కోసం తిరుగు బాటు చేయడానికి జనాన్ని కూడగట్టుకోవాలని ప్రయత్నించడం అతడి దుష్టబుద్ధిని చాటుతున్నది. ఆస్థాన పండితుడు చెప్పినట్టు అతడి ప్రచారం వల్ల రాజ్యానికి మేలు తప్పి, హాని జరగదు. స్వశక్తీ, ధైర్యసాహసం, ఖడ్గచాలనంలోనేర్పు ఉన్నప్పుడే ఖడ్గం సాయపడగలదని మనిని, స్పష్టంగా చెప్పాడు. అవన్నీ పుష్కలంగా ఉన్న శశికాంతుడికి ఓటమి అన్నది లేదు. అందువల్ల రాజ్యానికి ఎలాంటి ఆపదారాదు," అన్నాడు.


రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం : టి. రాజేంద్ర రచన]





వయనాడు జైన ఆలయాలు



కేరళ రాష్ట్రం కాలికట, కన్ననూ ర్ జిల్లాలకూ తవి ళనాడు నీలగిరి జిల్లాకూ సిరిహద్దు ప్రాంతంలో ఉన్న కొండలతో నిండిన వయు నాడు జిల్లాలో పిలు జైన ఆల యూ లు ఉన్నాయి. వీటిలో చాలావరకు శిథిలావస్థిలోనే ఉన్నాయి.

అయి తే, భారతీయు పిురాతత్వ శాఖ యూ జవూ న్యంలో ఉన్న సి ల్తాన బ్యాటరీలోని ఒక ఆలయూ న్ని వూ త్రం దీనికి వి నహాయి ం పిుగా చెప్పవచ్చు.

12-14వ శతాబ్దాల వు ధ్య నిర్మించబడిందని భావించబడే ఈ ఆలయ ం ఇటీవల పి ర్తిగా పిునర్నిర్మించబడింది. పిర్యాటకుల, యూ త్రికుల సిందర్శనానికి త్వరలో అను తించబడను న్నది.

మైసూరు వీర ు టిప్పుసి ల్తాన జైతయూ త్ర సిందర్భంగా ఇది ఆయు ధాగారంగా ఉపి యోగ పడిందని చారిత్రక ఆధారాలు చాటి చెబుతున్నాయి.

ఒకప్పుడు దీనిని గణపితి వట్టావు అని పిలిచేవారు. ఆ తరవాతే, సి ల్తాన బ్యాటరీ అనే ప్రిసిద్ధ నావు ం ఏర్పడింది.

ఇటీవల ఆలయ ప్రాంగణంలోని ఒక బావిని పూడిక తీస్తున్నప్పుడు, రెండు విగ్రహాలు బయు టపిడ్డాయి. అందు లో ఒకటి వు హావీర జైను డి తెల్ల చలవరాతి విగ్రిహం. రెండవది నల్లటి చలవరాతితో వు లచబడిన తల.

ఆంధ్ర ప్రదేశ్ జానపద కథ

చిట్టచివరకు అదృష్టం!


వీరభద్రుడనే రాజు పరమ దయాస్వభావుడు. ప్రజలకు ఎలాంటి కొరతా లేకుండా పరిపాలించడంతో పాటు, అవసరంలో ఉన్నవారిని ఆదుకునేవాడు. ఎవరైనా కొత్త వ్యాపారం ప్రారంభించాలన్నా, తీర్థయాత్రలకు వెళ్ళి రావాలన్నా, దీర్ఘవ్యాధులతో బాధ పడుతూ వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సాయం అర్థించినా లేదనకుండా ఇచ్చేవాడు.


రాజు నుంచి సాయం పొందిన వారికి అంతటితో కష్టాలు తీరిపోయేవి. అదృష్టం కలిసి వచ్చేది. రాజుగారిచ్చిన డబ్బుతో ప్రారంభించిన వ్యాపారం అభివృద్ధి చెందిందనీ, మొక్కు తీర్చుకున్నామనీ, దీర్ఘవ్యాధినయమై ఆరోగ్యవంతులమయ్యామనీ సాయం పొందినవారు వచ్చి చెబుతూ ఉంటే, రాజు వారిమాటలు విని ఎంతో ఆనందించేవాడు.

అయితే, ఒక్క విషయంలో మాత్రం రాజును తీరని విచారం పెడించసాగింది. రాజుగారికి వీరమూర్తి అనే దూరపుబంధువు ఉండేవాడు. అతడు కడు బీదవాడు. అతనికి సాయపడాలని రాజు ఎన్నిసార్లు ప్రయత్నించినా కతకదృష్టుడు కాలేకపోయాడు. వీరమూర్తి మంచి వేటగాడు. వివిధ విషయాల మీద పద్యాలు అల్లి సాహితీ ప్రియుడైన రాజుగారికి వినిపించేవాడు. అతడు అలా వినిపించినప్పుడల్లా, రాజు అతన్ని విలువైన కానుకలతో, ధనంతో సత్కరించేవాడు.

అయితే, వాటిని సద్వినియోగం చేసుకునే లోపలే, దొంగలు దోచుకునేవారు; లేదా తనే పోగొట్టుకునేవాడు. అందు వల్ల అతడు దారిద్ర్యం నుంచి బయటపడలేకపోయాడు.

ఒకనాడు వీరమూర్తి అడవికి వెళ్ళి, ఎన్నో జంతువులను వేటాడి వచ్చాడు. అతడు తెచ్చిన వాటిని చూసి రాజు పరమానందం చెందాడు. సభాసదుల సమక్షంలో అతన్ని ఘనంగా సత్కరించాలనుకున్నాడు. అందువల్ల వెంటనే సభను





ఏర్పాటు చేసి, "వీరమూర్తి ఎంత గొప్ప వేటగాడో మీకు తెలియనిది కాదు. అయితే, ఈరోజు అతడు మునుపెన్నడూ లేని రీతిలో అనేక వన్యమృగాలను వేటాడి తన అద్భుత శక్తిసామర్థ్యాలను ప్రదర్శించాడు. మీ అందరి సమక్షంలో అతన్ని ఘనంగా సత్కరించాలని ఆశిస్తున్నాను!" అంటూ మిలమిలా మెరుస్తున్న ఒక నారింజ పండును అందించి మందహాసంతో సాగనంపాడు.

అతడు వెళ్ళగానే సభలో గుసగుసలు చెలరేగాయి. రాజుగారు తన బంధువును పరిహసిస్తున్నాడా ఏం? అని అందరూ అనుకోసాగారు. అయితే రాజు ఆ గుసగుసలను విననట్టే ఊరుకున్నాడు. రాజు ఇచ్చింది మామూలు నారింజ పండు కాదనీ, దాన్నిండా మణులు, మాణిక్యాలు ఉన్నాయన్న నిజం వీరమూర్తి గాని, సభికులు గాని గ్రహించలేకపోయారు.

వీరమూర్తి, బహుమతిని గురించి అంతగా పట్టించుకోలేదు. సభలో రాజు తనను మనసారా అభినందించాడు. అదే గొప్ప బహుమతి. అది చాలు! అనుకుంటూ ఉత్సాహంగా ఇంటికేసి నడవసాగాడు.

మార్గమధ్యంలో అతనికో సాధువు ఎదురుపడి, భిక్షాపాత్రను చూపాడు. వీరమూర్తి దగ్గర ఏదీ లేకపోవడంతో, సంచీలో ఉన్న రాజుగారిచ్చిన నారింజను తీసి, "చాలా ఆకలితో ఉన్నట్టున్నావు. ఈ పండును తిను," అంటూ భిక్షాపాత్రలో వేసి ముందుకు వెళ్ళిపోయాడు.

నారింజ మరీ బరువుగా ఉండడం గమనించి సాధువు ఆశ్చర్యపోయాడు. మిలమిల మెరుస్తుండడంతో దాన్ని రాజుగారికి ఇస్తే బాగుంటుందనుకున్నాడు. వెంటనే రాజుగారి సమక్షానికి వెళ్ళాడు.

రాజు అతన్ని చూడగానే సాదరంగా స్వాగతం పలికి, ఉచితాసనంలో కూర్చోబెట్టాడు. రాజు నోటి నుంచి మాట వెలువడక ముందే, "ప్రభూ, ఈ పేద సాధువు ఇచ్చే కానుకను వద్దనకండి. ప్రభువులు చిరకాలం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి!" అంటూ నారింజను రాజుగారి చేతుల్లో పెట్టాడు.

దానిని ఒక్కసారి చూడగానే, వీరమూర్తి అదృష్టం ఎలాంటిదో రాజుకు తెలిసిపోయింది. రాజు దాన్ని పుచ్చుకుని సాధువుకు సంచీనిండుగా వెండి నాణాలిచ్చి పంపాడు. సాధువు సంతోషంగా అక్కడి నుంచి బయలుదేరాడు.

కొన్నాళ్ళకు రాజుగారు పరివారంతో వేటకు

వెళుతున్నానని ప్రకటించగానే, వీరవుూర్తి కూడా ఆయన వెంట వెళ్ళాడు. మునుపటికన్నా ఎక్కువ వు గాలను వేటాడి చంపాడు. రాజుగారు వుళ్ళీ అతడికి నారింజను బహువుతిగా ఇచ్చాడు. అది చాలా ప్రత్యేకమైనదని భావించిన వీరవుూర్తి దాన్ని సంచీలో వేసుకుని ఇంటి దారి పట్టాడు. అతడు ద్వారాన్ని సమీపిస్తూండగా ఒక రాజోద్యోగి ఎదురయ్యాడు. అతడు తాంబూలం నవులుతున్నాడు. దాని పరివుళానికి ముగ్ధుడై, "నాకూ కాస్త ఆకు వక్క ఇస్తావా?" అని అడిగాడు వీరవుూర్తి. రాజోద్యోగి ఇవ్వగానే, వీరవుూర్తి నారింజను అతడి చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు.

వ్యంగ్యంగా నవ్వుతూ నారింజను అందుకున్న రాజోద్యోగి, రాజుగారి వద్దకు తిరిగి వెళ్ళి, తాంబూలానికి బదులుగా దీనిని పుచ్చుకున్నానని చెప్పి నారింజను ఆయనకు అప్పగించాడు. "తమరు రెండు సార్లు ఆయనకు దీనిని ఇచ్చారు. రెండుసార్లూ దీని విలువ తెలుసుకోలేక దక్కించుకోలేకపోయాడు. ఇకపైకూడా ఆయనకు సౌయ్య పిడాలను కోవడం వథా! ఆయన జీవితంలో పైకి రాలేడు," అన్నాడు రాజోద్యోగి.

రాజు ప్రసన్నంగా తల పంకించాడు. వురి కొన్ని రోజులలో వీరవుూర్తి వేటాడడంలో అపూర్వ ప్రతిభను కనబరచాడు. ఇదే చిట్టచివరి సారి అనుకుంటూ రాజు వుళ్ళీ అతనికి నారింజను ఇచ్చాడు. వీరవుూర్తి దానిని రాజు నుంచి అందుకోబోతూండగా, చేయి జారి అది కింద పడి వుుక్కలుగా విరిగి పోయింది. దానిలోని వుణులూ, వూణిక్యాలూ బయట పడ్డాయి.

"క్షవించండి, వుహారాజా!" అంటూ అతడు కిందికి వంగి వాటిని ఒక్కొక్కటిగా ఏరుకుంటూ, సంతోషంగా నవ్వుతూన్న రాజు కేసీ అబ్బురపాటుతో చూడసాగాడు. "చిట్టచివరకు నిన్ను అదష్టం వరించింది. ఇన్నాళ్ళ నేను నీకు సౌయ్య పిడాలను కున్నప్పుడల్లా, నీకు తెలియకుండానే, అంగీకరించడానికి తిరస్కరించావు. నేను ఇచ్చిన నారింజను ఇతరులకు ఇచ్చేశావు. ఇకపై నీకు అన్నీ వుంచిరోజులే!" అన్నాడు రాజు.

రాజు వీరభద్రుడు, వీరవుూర్తి జీవితానికి సరిపడా బంగారు నాణాలు ఇచ్చి పంపాడు. అతడు అచిర కాలంలోనే ధనికుడయ్యాడు. రాజుగారిలాగే తను కూడా వీలైనప్పుడల్లా అవసరాల్లో ఉన్న వారిని ఆదుకోసాగాడు.





వ్యాపారంలో లౌక్యం

ధర్మకటకం చిన్నరాజ్యం. దానికి రాజు ధర్మరాజు. ఆయన ప్రజలను కన్న బిడ్డల్లా పాలిస్తాడని ఇరుగు పొరుగు రాజ్యాలలో కూడా పేరు గాంచాడు. అయితే, ఆయన తన మంత్రులనూ, రాజోద్యోగులనూ అమితంగా విశ్వసించేవాడు. అందువల్ల అప్పుడప్పుడు కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చేది. ధర్మకటకం రాజ్యంలో వివిధ హస్తికళలు అభివృద్ధి చెందాయి. రత్నకంబళ్ళు, పట్టుచీరలు ఇతరరాజ్యాలకు ఎగుమతి అవుతూ ఉండేవి.

ఒకరోజు ధర్మరాజు తన పట్టమహిషి ధనలక్ష్మితో రథం మీద నగరవిహారానికి బయలుదేరాడు. నగర ప్రజలు రాజదంపతులను ఘనంగా ఆదరించారు. నగర వీధులలో వెళుతూ ఉండగా రత్నాచారి అనే వర్తకుడి అంగడిలో ఉన్న పట్టు చీరలూ, రత్న కంబళ్ళూ రాణి గారిని ఆకర్షించాయి.

రాజభవనానికి తిరిగి రాగానే రాణి, రత్నాచారి అంగడిలోని కొన్ని పట్టుచీరలు, రత్న కంబళ్ళు కావాలని రాజును కోరింది. రాజు గారు తన మహామంత్రిని పిలిచి, రాణిగారి కోరిక వెల్లడించి, ''వెంటనే వాటి ధర చెల్లించి వస్త్రాలను తెప్పించు,'' అని ఆజ్ఞాపించాడు.


''అదెంత పని ప్రభూ! ఘడియలో పూర్తి చేస్తాను,'' అని చెప్పిన మహామంత్రి ఆ పనిని కోశాధికారికి అప్పగించాడు.

చిటికల్లో చేస్తానని చెప్పి, కోశాధికారి ఆ పనిని వాణిజ్యాధికారికి అప్పగించాడు. వాణిజ్యాధికారి, పన్నులు వసూలు చేసే అధికారికీ, ఆ అధికారి భటులకూ అప్పజెప్పారు.

భటులు వెళ్ళి రత్నాచారికి విషయం వివరించారు.

''మహారాణిగారికి కావాలంటే అంగడినే తరలిస్తాను,'' అంటూ రత్నాచారి సంతోషంగా ఓ పాతిక పట్టుచీరలూ, పాతిక రత్న కంబళ్ళూ భటులకు అందించాడు. వాటితో పాటు, భటుల భార్యలకు కూడా రెండేసి పట్టుచీరలు తీసుకెళ్ళమని ఇచ్చాడు.

'వియోగి'



''మాకిచ్చారు బామాది. మరి మా పేర్వాళ్ళ మాటేమిటి?'' అన్నారు భటులు.

రత్నాచారి చేసేదిలేక వాణిజ్యాధికారికీ, పన్నులు వసూలు చేసే అధికారికీ కూడా పట్టు చీరలు, కంబళ్ళు ఇచ్చిపంపాడు.

ఆ రాత్రి రత్నాచారికి ఓపట్టాన నిద్రపట్ట లేదు. రాణీగారికి పంపిన పట్టుచీరలు, కంబ ళ్ళు చాలా ఖరీదైనవి. ఎంత కాదన్నా వాటి ధర ల వరహాల పైమాటే. కొన్ని రోజులు రొక్కం కోసం ఎదురు చూశాడు. ప్రయో జనం లేకపోయింది. ఆ విషయంగా భటు లను, అధికార్లను అడగడం బామూడదని, రాజుగారికి చాలా సన్నిహితుడైన కోశాధికారికి తాను పంపిన పట్టుచీరలు, రత్నకంబళ్ళ ధరలు పేర్కొని ఒక నమ్మకమైన సేవకుడి ద్వారా వినతి పత్రం పంపాడు.


కోశాధికారి ఆ వినతిపత్రాన్ని వాణిజ్యాధికా రికి ఇచ్చాడు. వాణిజ్యాధికారి పన్నులు వసూలు చేసే అధికారిని పిలిచి తీవ్రంగా మందలిం చాడు.

మర్నాడు తన రొక్కం తనకు వస్తుందని ఆశతో ఎదురు చూసిన రత్నాచారికి ఆశాభం గమే కాకుండా, అవమానం కూడా కలిగింది.

వాణిజ్యాధికారి గూఢచారులు వచ్చి, రత్నా చారి అంగడిని శోధించారు. పన్నులు సరిగ్గా కట్టడం లేదని తేల్చారు. అంతేగాక, అతని వద్ద లెక్కకు మించిన సంపద ఉందని కనుగొ న్నారు. అంతే! రత్నాచారిని నిర్బంధించి కారా గారంలో వేశారు.

రత్నాచారి భార్యాపిల్లలు తీవ్రమైన దిగ్భ్రాంతి కిలోనై ఏం చేయడానికీ దిక్కుతోచక విల విలలాడసాగారు. సరిగ్గా ఆ రోజు సాయంకా లమే, కాశీయాత్రకు వెళ్ళిన, రత్నాచారి తండ్రి మాణిక్యాచారి ఇంటికి తిరిగి వచ్చాడు. జరిగిన దానిని తెలుసుకుని తన బాల్యస్నేహి తుడైన కోశాధికారి వేమన్నను కలుసుకుని సంగతి చెప్పాడు. అయన్ను వెంటబెట్టుకుని వెళ్ళి, కోశాధికారిని చూసి తన కొడుకు తరఫున మాపణలు తెలియజేశాడు. తన కొడుకు రత్నాచారి వద్ద ఉన్న సంపద చాలా వరకు పిత్రార్జితమనీ, పన్నులు సక్రమంగా చెల్లిస్తున్నాడనీ తగిన ఆధారాలతో నిరూపించి, అతన్ని బయటకు తీసుకురాగలిగాడు.

ఇవన్నీ జరగడానికి దాదాపు నెలరోజులు పట్టింది. ఆ సమయంలో రత్నాచారి వ్యాపారం బాగా దెబ్బతిన్నది. తనకు జరిగిన దుర న్యాయం తలుచుకుంటే రత్నాచారికి నిద్ర



పిట్టడం లేదు . ''వు నకు జరిగిన అన్యాయం గురించి నేనే స్వయంగా వెళ్ళి రాజుగారికి ఫిర్యాదు చేస్తాను ,'' అన్నాడు రత్నాచారి తండ్రితో.

ఆ మాట వినగానే తండ్రి గాఢంగా నిట్టూర్చి, ''నువ్వొక వ్యాపారి కొడుకువై ఉండీ, ఇన్నాళ్ళు వ్యాపారం చేస్తూ కూడా నీకు లౌక్యం అబ్బలేదు . లౌక్యం లేకనే గోటితో పొయ్యే దానికి, గొడ్డలిదాకా తెచ్చుకున్నావు. మహారాణిగారికిచ్చిన పట్టు చీరలు , రత్నకంబళ్ళ గురించి కోశాధికారికి వినతి పత్రం పంపకుండా ఉన్నట్లు అయితే, డబ్బు పోయినా నీకు గౌరవం మిగిలి ఉండేది. ఇన్ని తిప్పలు వచ్చేవి కావు'' అన్నాడు .

''లక్ష వరహాల సొమ్ము! ఎలా వదులుకోమంటావు? నాకు ఎవరిస్తారు ?'' అని అడిగాడు రత్నాచారి బాధగా.

''లక్ష కాదు . కోటి వరహాలు సంపాదించి ఉండేవాడివి, కాస్త తెలివిని ఉపయోగించి రాజుగారి విశ్వాసం పొంది ఉంటే!'' అన్నాడు తండ్రి.

''అంటే, రావలసినదాన్ని అడగడమే అపరాధం అంటావా?'' అని ఎదురు ప్రశ్న వేశాడు రత్నాచారి.

''అడగడం అపరాధం కాదు ; అడిగిన పద్ధతిలోనే లౌక్యం లేదు . అందుకే, ఇంత వ్యాపారనష్టం, పరువు నష్టం ఎదుర్కోవలసి వచ్చింది'' అన్నాడు తండ్రి.

''నువ్వేం చెబుతున్నావో నాకు అర్థం కావడం లేదు,'' అన్నాడు రత్నాచారి అయోమయంగా.

''రాజుగారు మంచివాడు అనుకున్నంత మాత్రాన ఆయన పరివారమంతా మంచివారనుకోవడం తెలివిగలవాళ్ళ లక్షణం కాదు . అలా అని

వారిని పిగ చేసి కుంటే వు నలాంటి వారికి వ్యాపారం ´ఐం సాగదు . అందు కే, వ్యాపార రహస్యాలు తెలు సి కుని లౌక్యంగా వ్యాపారం చేసు కోవాలంటావు . వు క్కుసూ టిగా పొయ్యే వాడికె వు క్కు పిచ్చడమవు ంది. ఇంత అను భవించాక కూడా నీకు తెలివిరాకపోవ డవే ఆశ్చర్యంగా ఉంది,'' అన్నాడు తండ్రి బాధగా.

''సరే, అప్పుడు నేను ఏం చేసి ఉండా లంటావూ? డొంక తిరు గు డు లేకుండా సూ టిగా చెప్పు,'' అన్నాడు రత్నాచారి.

''ను వ్వూమొదటే పెద్ద పొరబాటు చేశావు. రాణిగారు కోరిన చీరలు , కంబళ్ళతో పాటు భటు లకు కూడా ఇచ్చావూ పైఅధి కారు లకూ పింపావూ అంటే, వాళ్ళను వు ంచి చేసు కోవాలను కున్నావూను వ్వూచేసిన ఆపిని కూడా ఒక విధంగా లంచవే కదా? అదే నీకు బెడిసికొట్టింది. అలా కాకుండా రాణిగారు కోరిన వస్త్రాలు ను వ్వే స్వయు ంగా తీసు కుని వెళ్ళి పిది వు ంది ఎదు ట ఇచ్చి ఉంటే, నీకు రావలసిన వస్త్రాల ఖరీదు తో పాటు వు ంచి ప్రచారం కూడా వచ్చి ఉండేది. వు న అంగడి వు ంధు 'రాణిగారు ధరిస్తున్న దు స్తులు వూ దగ్గర దొరు కుతాయి ' అని ఒక చిన్న ప్రకటన పెట్టినా వు న వ్యాపారం బాగా పెరిగేది. నీకీ బాధలు , నష్టాలు , కష్టాలు వచ్చేవి కావూ అవునా?'' అన్నాడు తండ్రి.

''అవును , వీ రన్నది వు వూ్మటికీ నిజం,'' అన్నది అక్కడే ఉండి వూ వు గారి వూ టలను విన్న రత్నాచారి భార్య.

తండ్రి లోకజ్ఞానికీ, వ్యాపార తెలివికీ రత్నా చారి అబ్బుర పడ్డాడు .

ఇది జరిగిన పదిహేను రోజుల తరవాత, రత్నాచారి తండ్రికి కోశాధికారి ను ంచి పిలు పు వచ్చింది. ఆయనవెళ్ళి కోశాధికారిని కలుసు కున్నాడు . అప్పుడు కోశాధికారి, ''వీ కొడు కు రత్నాచారికి జరిగిన అన్యాయు ం రాజుగారి ద ష్టికి తీసుకు వెళ్ళాను. ఆయన విచారణ జరిపి, దోషు లను శిక్షించి, రత్నాచారికి చెంద వలసిన మొత్తానికి రెట్టింపుగా చెల్లించమని ఆదేశించారు ,'' అంటూ రెండు లక్షల వర హాలు అందజేశాడు .

ఆ మొత్తాన్ని చూసి రత్నాచారి, ఆయన భార్య, కొడు కు ఎంతగానో సంతోషించారు .



చందమామ కబుర్లు

జంతు ప్రదర్శనశాలలో జన్మదిన వేడుక!



గత నవంబర్ 15వ తేదీ ఆస్ట్రేలియా లోని బ్రిజబేన జంతు ప్రిదర్శన శాలలో జన్మ దిన వేడు క జరిగింది. 175సిం.లు పై ర్తిచేసి కున్న హారియు ట అనే తాబేలు కు ఆరోజు జన్మదినం. దానికి లేత ఎర్ర పిలంగ్ర హైబిఇకఇ ఫ్లివర్ కేక్ ఇవ్వబడింది. దానిని చూ సీ సిందర్శకులందరూ ఎంతో సింతోషిం చార్రు . హారియు టను 1835వ సిం.లో సి ప్రిసీద్ధ శాస్త్రవేత్త డార్విన పేద్ద పేద్ద తాబేళ్ళకు ప్రిసీద్ధిగాంచిన జల్లు ంట గాలపాగోఇ దీవిలో కను గొన్నాడు . గత 17 సిం.లు గా బ్రిజబేన జూలో ఉంటు న్నది. దాని ర´ణా బాధ్యతలు నిర్వహిస్తున్న స్టైవ ఇర్విన, అది వ్ర రో పాతిక సింవత్సరాలు జీవించే అవకాశం ఉందని చెబుతున్నాడు. ప్రపంచంలోనే అత్యధికమైన వయు సి గల జంతువు కూడా అద్వైత్య-1 అనే తాబేలు అన్నది ఇక్కడ చెప్పుకో తగ్గ మరో విశేషం. అది కలకల్తా అలిపై ర్ జూలో ఉంటు న్నది. దాని వయు సి 255 సిం.లు . దీనిని గవర్నర్ జనరల లార్డ్క్లైవ తీసి కువచ్చి కలకత్తా జంతు ప్రిదర్శనశాలకు ఇచ్చాడని చెబు తార్రు .

భారతీయ మహిళా అంతరిక్షగామి!



ముప్పై అల్లు ధు సిం.ల వయు సి గల ఎఇ. వనజా శివసి బ్రహ్మణ్యం వ్ర లేసియా లో స్థిరపిడిన భారతీయు సింతతికి చెందిన మహిళా ఇంజినీర్. వచ్చే సింవత్సరం ఇంటర్నేషినల స్పేస్ స్టేషన్‌కు వెళ్ళిరావడానికి ఎంపికయిన నలు గ్ర ర్ర అభ్యర్థ్ల లలో వనజ ఒకర్ర . వ్ర రి వ్రు గ్గ ర్ర పిత్రు షి అభ్యర్థ్ల లతో పాటు ఆమె ప్రస్తుతం రష్యన్ స్పేస్ ఏజెన్సీలో జరిగే వైద్య సంకేతిక పరీక్షల కోసం మాస్కోకు వెళుతున్నది.

చందమామ క్విజ్ - 9

Co-sponsored by
Infosys FOUNDATION,
Bangalore

అన్నీ సరైన సమాధానాలు
రాసిన ఒకరికి బహుమతి
రూ. 250లు.*


ఈ క్విజ్‌లో అడిగే ప్రశ్నలన్నీ 2005 జనవరి–డిసెంబర్ మధ్య వెలువడిన చందమామ సంచికలలోని కథలు, శీర్షికల నుంచే ఉంటాయి. చదివినవి జ్ఞాపకం ఉంటే వీటన్నిటికీ సమాధానాలు వెంటనే స్ఫురిస్తాయి. లేకుంటే పన్నెండు సంచికలను పక్కన పెట్టుకుని తిరగేస్తే ఇట్టే తెలిసిపోతాయి. కనుగొనడం కూడా చాలా సరదాగా ఉంటుంది.

*సరైన సమాధానాలు రాసినవారు ఒకరికన్నా ఎక్కువ మంది ఉన్నట్టయితే బహుమతి మొత్తం డ్రా ద్వారా తీసిన ఐదుగురికి సమానంగా పంచబడుతుంది.

మీరు చేయవలసిందేమంటే : 1. సమాధానాలు రాయండి. 2. మీ పేరు, వయసు (16 ఏళ్ళలోపు ఉండాలి), పిన్‌కోడ్‌తో సహా పూర్తి చిరునామా రాయండి. 3. ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే పాల్గొనాలి. 4. చందాదారులైతే, ఆ నంబర్ రాయండి. 5. కవరు మీద చందమామ క్విజ్-9 అని రాసి, చందమామ పూర్తి చిరునామా రాసి మాకు పంపండి. 6. అక్టోబర్ నెలాఖరులోగా మీ ఎంట్రీ మాకు అందాలి. 7. డిసెంబర్ నెల సంచికలో ఫలితాలు వెలువడతాయి.

1. విఘ్నమా అంటే నిర్వచనం ఏమిటో తెలుసా?
2. ప్రాచీన గ్రీకు మహిళలు పూజించిన వివాహాల అధిదేవత పేరేమిటో తెలుసా?
3. బొప్పాయి పండులో ఔషధ గుణాలు నిండిన తెల్లటి పదార్థం పేరేమిటి?
4. "మనిషినై పుట్టినందుకు సార్థకత కోసం ఆరాటపడుతున్న నన్ను, ఈ రాత్రివేళలో నగరం దాటించిన, నీ ఉపకారాన్ని మరువలేను," అని సిద్ధార్థుడు కృతజ్ఞతలు తెలియజేసిన సారథి పేరేమిటి?
5. దక్షిణ భారతదేశంలోని ఒక జిల్లాను 'పొగాకు వాడకూడని ప్రాంతంగా' ప్రకటించారు. అది ఎక్కడ ఉన్నది?
6. "దేవుడు ప్రపంచం సంక్షోభంలో తల్లడిల్లాలని ఆశించలేదు. తన బిడ్డలు శాంతి సౌఖ్యాలతో, సంపదలతో, మంచి పాలనతో వర్ధిల్లాలనే కోరుకున్నాడు," అని శిలాశాసనాలలో చెక్కించిన పర్షియన్ పాలకుడు ఎవరు?

7. ఈ చిత్రం ఏ కథలో చోటు చేసుకున్నది?



సాహితీ కదంబం

రంగయ్య సంపద!

అవంతీ నగర సమీపంలోని అరణ్య ప్రాంతం లోగల ఒక గ్రామంలో రంగయ్య, మాధవయ్య అనే ఇద్దరు మిత్రులు ఇరుగుపొరుగు ఇళ్ళల్లో నివసిస్తుండేవాళ్ళు. ఇద్దరూ అడవికి వెళ్ళి, మూలికలను సేకరించి, నగరానికి తీసుకుపోయి వైద్యులకు అమ్మి, వాళ్ళిచ్చే సొమ్ముతో తమ కుటుంబాలను నెట్టుకు రాసాగారు.


ఇద్దరూ కష్టపడి శ్రమించే స్వభావం కలవారు. మాధవయ్యకు మితిమించిన దైవభక్తి. ఎప్పటికైనా దేవుడి కరుణతో తమ కష్టాలు తొలగిపోయి, చీకూ చింతా లేని జీవితం గడపగలమని కలలు కంటూ ఉండేవాడు. రంగయ్యకు దైవభక్తి లేకపోలేదు గాని, అంతకు మించిన పరోపకారబుద్ధి కలవాడు.

అడవికీ, గ్రామానికీ మధ్య చిన్న వాగు పారుతోంది. దాని గట్టున వేపచెట్టు కింద అమ్మవారి గుడి ఉంది. మిత్రులు ఇద్దరూ అడవిలోకి వెళ్ళే ముందు అమ్మవారికి మొక్కుకుని వెళ్ళేవారు. తిరిగి వచ్చేప్పుడు, అడవిలో దొరికిన ఒకటి రెండు పళ్ళను, అమ్మవారి విగ్రహం ముందుంచి వెళ్ళేవారు. అలా రోజులు గడిచేవి.

ఒకనాడు వాళ్ళు అడవినుంచి తిరిగి వస్తుండగా, గుడి ముందు కంటిచూపు సరిగా లేని ఒక ముసలివాడు కనిపించాడు. మితిమించిన నీరసం కారణంగా లేచి నిలబడలేక పోయాడు. రంగయ్య ముసలివాణ్ణి చూడగానే, వాగు నుంచి నీళ్ళు తెచ్చి తాగడానికి ఇచ్చి, దప్పిక తీర్చాడు. ఆ తరవాత చేతిలోని పళ్ళనిచ్చి, నగరానికి బయలుదేరాడు.

అయితే, మాధవయ్య, ముసలివాణ్ణి ఏమాత్రం పట్టించుకోలేదు. అమ్మవారికి భక్తితో మొక్కుకుని, సేకరించిన మూలికలతో నగరం కేసి బయలుదేరాడు.

మరునాడు కూడా ముసలివాడు అక్కడే ఉన్నాడు. రంగయ్య, తెచ్చుకున్న రొట్టెల్లో రెండు అతనికిచ్చి తినమన్నాడు. తిరిగి వచ్చేప్పుడు అడవి నుంచి తెచ్చిన పళ్ళను కొన్ని ముసలివాడికిచ్చి బయలుదేరాడు. ఇలాగే మూడు రోజులు గడిచాయి.



మూడో రోజు సాయంకాలం, రంగయ్య ఇంటి



వెనక కొట్టంలో ఆవుకు కట్టేసిన గుంజ పెకిలి రావడంతో, దాన్ని మళ్ళీ నాటడానికి అతడు పక్కనే గోతిని తవ్వసాగాడు. అప్పుడు గునపానికి ఏదో గట్టిగా తగిలింది. తీసి చూస్తే, చిన్న రాగి పాత్ర. దాన్నిండా బంగారు నాణాలు కనిపించాయి. వాటిని చూడగానే, తన దరిద్రం తీరిపోయిందని రంగయ్య ఎంతగానో సంతోషించాడు.

మరునాడు తెల్లవారగానే, ఈ సంతోష విషయాన్ని ముసలివాడికి చెబుదామని, మరిన్ని రొట్టెలు తీసుకుని రంగయ్య గుడి దగ్గరికి వెళ్ళాడు. అయితే, అక్కడ ముసలివాడు కనిపించలేదు. రంగయ్య అమ్మవారికి మొక్కుకుని ఇంటికి తిరిగివచ్చాడు. దొరికిన ధనంతో కొద్దిగా పొలం కొనుక్కుని వ్యవసాయం ప్రారంభించాడు. తీరిక దొరికినపుడల్లా అడవికి వెళ్ళి, మునుపటిలాగే మూలికలు సేకరించుకు వచ్చి అమ్ముకుంటూ, హాయిగా భార్యాపిల్లలతో కాలం గడపసాగాడు.

ఇదంతా చూసి మాధవయ్యకు చాలా ఆశ్చర్యం కలిగింది. అతడు ఒకనాడు అడవి నుంచి తిరిగి వచ్చి, మిట్టమధ్యాహ్నం కావడంతో, వాగులో కాళ్ళుచేతులు కడుక్కుని, అమ్మవారి గుడి ముందు కూర్చుని, ''తల్లీ, నేను నిన్ను ఎంత భక్తితో కొలుస్తున్నాను? అయినా, నా మీద నీకు దయ కలగడం లేదు! నా బ్రతుకు ఇంతేనా?'' అనుకుంటూ చెట్టు బోదెకు ఆనుకుని అలాగే నిద్రపోయాడు. అప్పుడతనికి ఒక కలవచ్చింది. ''నా మీద భక్తి చూపుతున్నావు, సంతోషం. అయితే, సాటి మనుషుల మీద కనికరం అన్నది నీలో కరువైంది కదా? కంటిచూపులేక కదలలేని ముసలివాడికి సాయం చేయకుండా నన్ను మొక్కి ప్రయోజనం ఏమిటి? నీలాంటి వాడికి సంపదలు కలిగితే, పొరుగు వారికి ఒరిగేదేమిటి? నీ మిత్రుడు రంగయ్య వంటి వాడికి సంపదలు కలిగితే, చుట్టూ ఉన్న పదిమందికీ సాయపడగలడు. సంపదల వల్ల ప్రయోజనమే అది కదా. సాటి మనిషికి సాయపడాలనే దయాగుణమే అతడికి సిరిసంపదలను తెచ్చిపెట్టింది?'' అన్న మాటలు వినిపించాయి.


మాధవయ్య ఉలిక్కిపడి లేచాడు. ''తల్లీ, నా కళ్ళు తెరిపించావమ్మా. ఇకపై నాలాగే అందరినీ భావించి, చేయతగిన సాయం చేయగలను,'' అంటూ అమ్మవారికి మొక్కుకుని ఇంటిదారి పట్టాడు.

– కె. రాజీవ్ రెడ్డి
కోయిలకుంట్ల - 518 134(ఆం.ప్ర)

మహనీయుల జీవితాల్లో ఆసక్తికర ఉదంతాలు (10)

ధీరోదాత్త అభిప్రాయం!





ఈనాడు అమెరికా సంయుక్త రాష్ట్రాలుగా పిలువబడుతూన్న దేశం 1861-1865 మధ్య కాలంలో రెండు శిబిరాలుగా విభజింపబడి ఉండేది. బానిసత్వం అనే సంప్రదాయాన్ని కొనసాగించడమూ, నిర్మూలించడమూ అన్న సమస్య మీద ఒకదానిపై ఒకటి పోరాడుతూ ఉండేవి. బానిసత్వాన్ని నిర్మూలించాలనే ఉత్తరాది రాష్ట్రాలు 'యూనియన్' అనీ, దక్షిణాది రాష్ట్రాలు 'కాన్ఫెడరసీ' అనీ పిలువబడేవి. దక్షిణాది కాన్ఫెడరసీ విచ్ఛిన్నమయ్యేంతవరకు రెండు శిబిరాల మధ్య అంతర్యుద్ధం కొనసాగింది.

అయితే, ముఖ్యమైన ఆ చారిత్రక సంఘటనకూ, మనం ఈ శీర్షికలో ప్రస్తావిస్తున్న క్లుప్తమైన సంభాషణకూ అంతగా సంబంధం లేదు. ఆ సంభాషణ 'కాన్ఫెడరసీ' ప్రెసిడెంట్ జఫర్సన్ డేవిస్‌కూ అతని సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ రాబర్ట్ లీకి మధ్య చోటు చేసుకున్నది.

ఒకనాడు ప్రెసిడెంట్, సైన్యాధ్యక్షుణ్ణి పిలిచి, చాలా ముఖ్యమైన విభాగంలో ఉన్నత పదవి ఖాళీ అయిందని తెలియజేశాడు. ఆ ఉద్యోగానికి తగిన వ్యక్తిగా ఆయన ఒకరిని సూచించాడు. ఆ వ్యక్తి పేరు 'మిస్టర్ ఎక్స్' అనుకుందాం. "ఆ విభాగానికి నాయకత్వం వహించవలసిన వ్యక్తి చాలా నిజాయితీపరుడూ, రుజువర్తనుడూ, ధైర్యశాలీ అయి ఉండాలని నీకు తెలుసు కదా? మిస్టర్ ఎక్స్ ఆ పదవికి తగినవాడని నువ్వు

భావిస్తున్నావా? నీ అభిప్రాయాన్ని బట్టి నా నిర్ణయం ఉంటుంది. నీకు ఆమోదయోగ్యమయినట్టయితేనే, అతనికి ఆ పదవీ నియామక ఉత్తర్వు మంజూరు చేస్తాను," అన్నాడు.

జనరల్ లీ కేసీ చూస్తూ, ప్రెసిడెంట్ కార్యదర్శి భావయుక్తంగా నవ్వాడు. మిస్టర్ ఎక్స్‌కు ఆ పదవి ఎంతో గౌరవప్రదమైనప్పటికీ, జనరల్ లీ ఆ నిర్ణయానికి అంగీకరించడని కార్యదర్శి దృఢంగా నమ్మాడు.

"నిజం చెప్పాలంటే, ఆ పదవికి అంతకన్నా మించిన వ్యక్తి మీకు దొరకడు. మిస్టర్ ఎక్స్ అందుకు సరైన వ్యక్తి. క్లిష్టతరమైన ఇలాంటి పరిస్థితిలో అలాంటి కార్యనిర్వాహకుడు మనకు చాలా అవసరం. అతడు మన నమ్మకాన్ని వమ్ము చేయడు," అన్నాడు జనరల్ లీ.

"అయ్యో, భగవంతుడా!" అని ఆశ్చర్యపోయాడు ప్రెసిడెంట్ కార్యదర్శి.

"ఏమిటి సంగతి?" అని అడిగాడు జనరల్ లీ. ప్రెసిడెంట్ దేమిటి తన కార్యదర్శి కేసీ ఆశ్చర్యంగా చూశాడు.

"చెబుతాను, జనరల్. మిస్టర్ ఎక్స్ ఎప్పుడు గాని మీ గురించి ఒక్క మంచి మాట చెప్పిన పాపాన పోలేదు. అవకాశం దొరికినప్పుడల్లా తమరు మహాగర్విష్ఠి, అహంభావి అనీ, అంతెందుకు అసమర్థుడని కూడా మీ మీద నిప్పులు చెరిగేవాడు! అలాంటి వ్యక్తిని తమరు ప్రతిష్ఠాత్మకమైన ఆ పదవికి ఆమోదించడం ఆశ్చర్యం కాదా?" అన్నాడు కార్యదర్శి.


"అవన్నీ నాకు తెలుసు. అయినా, ప్రెసిడెంట్ అడిగింది మిస్టర్ ఎక్స్ గురించి నా అభిప్రాయమే తప్ప, నా గురించి మిస్టర్ ఎక్స్ అభిప్రాయం కాదు కదా!" అని నింపాదిగా వివరించాడు నిజాయితీపరుడూ, మహా ధైర్యశాలీ అయిన జనరల్ లీ.

చందమామ క్విజ్ – 7 (ఆగస్ట్ '06) విజేతలకు అభినందనలు

1. బి. యస్. యన్. హారిక, మచిలీపట్నం – 521 002 (ఆం.ప్ర)
2. బి. మోహన్‌రావు, తుర్లపాడు, ప్రకాశం జిల్లా – 523 332 (ఆం.ప్ర)
3. సుర్తా లింగరాజు, మక్కువ, విజయనగరం జిల్లా – 535 547 (ఆం.ప్ర)
4. శ్రేయ, విజయనగర్ కాలనీ, హైదరాబాదు – 500 057 (ఆం.ప్ర)
5. మెట్టా శ్రీనివాసరెడ్డి, మాల్యవంతునిపాడు పోస్ట్ – 523 332 (ఆం.ప్ర)

చందమామ క్విజ్–7 సమాధానాలు

1. కారైక్కాల్ అమ్మయార్.
2. ధర్మాచరణ.
3. కాలేయం.
4. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్.
5. అనంతపురం జిల్లా గుడిబండ లు గ్రామం.
6. జిబియా బాయి, గుర్రమెక్కి యుద్ధరావు దాసు.
7. తమిళ రచయిత జయకాంతన.
8. విదేశ పౌరగాథలు (బాబిలోన్)– మతిమంచి తిన్న దేముడు!



పెరటిమొక్క

వల్లభశ్రేష్ఠి రాయపురంలో ఉన్న నగల వర్తకుడు. నగరంలోని ధనిక కుటుంబాల వారందరికీ శ్రేష్ఠి నమ్మకమైన వ్యక్తి కావడంతో అతనికి ఎప్పుడూ చేతినిండా పనీ, ఇనప్పెట్టె నిండా కాసులూ ఉంటూండేవి. అతనికి రామదేముడు, వాసుదేముడు కవల పిల్లలు. లేక లేక పుట్టిన వారవడంతో అతిగారాబం చేసింది తల్లి. దాంతో ఇద్దరికీ చదువుమీద శ్రద్ధ లేక పోయింది. తండ్రి వ్యాపారం పట్ల కూడా ఆసక్తి లేకుండా స్నేహితులతో సరదాగా కాలక్షేపం చేయడం వాళ్ళ నిత్యకృత్యంగా మారింది.

వల్లభశ్రేష్ఠికి పిల్లల ప్రవర్తన బాధ కలిగించ సాగింది. "వీళ్ళిద్దరూ ఇలా బాధ్యతారహితంగా తయారు కావడానికి నీ అతిగారాబమే కారణం. మనం వెళ్ళిపోయాక, వీళ్ళెలా బతుకుతారు?" అని అన్నాడు ఆవేదనగా శ్రేష్ఠి భార్యతో.

"నాలుగు తరాలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి ఉంది. అల్లారుముద్దుగా పెరిగిన పిల్లలు. కష్టపడి పని చేసి సంపాదించవలసిన అవసరం ఏముంది?" అని ఎదురు ప్రశ్నవేసింది ఆయన భార్య.


ఇక ఆమెతో మాట్లాడి లాభం లేదనుకున్న శ్రేష్ఠి అంతటితో ఆ విషయాన్ని వదిలిపెట్టాడు.

రెండు రోజుల తరవాత శ్రేష్ఠి కొడుకులను చేరపిలిచి, "విజయనగరంలో ఉన్న నా మిత్రుడు వరదయ్యకు అత్యవసరంగా ఈ లేఖను ఇచ్చిరావాలి. ఆ పని చాలా గోప్యంగా జరగాలి. అందుకే మీ ఇద్దరినీ పంపాలను కుంటున్నాను. ఈ లేఖను తీసుకు వెళ్ళి ఆయన చేతికివ్వండి. విజయనగరం అద్భుతమైన చారిత్రక నగరం. అక్కడి వింతలన్నీ చూసి నెమ్మదిగా తిరిగిరండి," అన్నాడు.

అన్నదమ్ములు అందుకు సంతోషంగా అంగీకరించి, అప్పటికప్పుడే బయలుదేరి విజయనగరం వెళ్ళారు.

లేఖ అందుకుని చదివిన వరదయ్య, వక్షణంగా తలపంకించాడు. ఆ తరవాత

నందిరాజు పద్మలతా జయరాం



మిత్రుడి కొడుకులిద్దరికీ ఆతిథ్యమిచ్చి, నగరంలోని వింతలూ, విశేషాలు చూడడానికి ఏర్పాటు చేశాడు. వరదయ్య భార్య వారిని ప్రేమతో ఆదరించింది. వరదయ్యకు కవల ఆడపిల్లలు శ్రేష్ఠి, శ్వేత చూడ చక్కనివారు. మంచి గుణవంతులు. వాసుదేవ, రామదేవులకు వారి మీద ఇష్టం కలిగింది.

వారం రోజుల తరవాత, వల్లభశ్రేష్ఠి నుంచి సేవకుడు ఒక ఉత్తరం తీసుకువచ్చాడు.

“నాయనలారా, అనుకోని ప్రమాదం వచ్చి పడింది. నాలుగు రోజుల క్రితం మన దుకాణంలో పెద్ద దొంగతనం జరిగింది. రాత్రికి రాత్రే మన ఆస్తి అంతా దొంగల పాలయింది. ఊళ్ళో వాళ్ళు కుదువపెట్టిన బంగారం కూడా పోవడంతో, ఇవ్వమని నిర్బంధిస్తున్నారు. నన్ను రాజుగారి వద్దకు తీసుకువెళ్ళడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ అవమానం భరించలేని నేను, మీ అమ్మ ఊరొదిలి వెళుతున్నాం. రోజులు కలిసొస్తే తిరిగి కలుద్దాం.”

ఉత్తరం చదివిన కొడుకులిద్దరికీ గుండె జారినంత పనయింది. భవిష్యత్తు పట్ల భయం పట్టుకున్నది.

సంగతివిన్న వరదయ్యలో అనూహ్యమైన మార్పు వచ్చింది. “ఊరికే కూర్చుని తినే వాళ్ళని పోషించడానికి నేను మీ నాన్నలాంటి కోటీశ్వరుణ్ణి కాను. ఇక మీ దారి మీరు చూసుకోండి,” అన్నాడు అన్నదమ్ములతో.

ఆ మాటలు విని వాళ్ళు అవమానంతో కుంచించుకుపోయారు. అయినా, ఏపనీ చేతగాని తమకు భుక్తి గడవడం ఎలా? అందువల్ల అభిమానం చంపుకుని వరదయ్యనే తమకు ఏదైనా పని ఇప్పించమన్నారు అన్నదమ్ములు. సరేనని వరదయ్య, రామదేవుడికి బట్టలకొట్టులో లెక్కలు రాసే పనినీ, వాసుదేవుడికి తనతోటలో పండిన కూరగాయలను సంతలో అమ్ముకుని వచ్చే పనినీ అప్పగించాడు. మొదట్లో అసలు ఒళ్ళు వంగని అన్నదమ్ములు పనిచెయ్యలేక చాలా అవస్థ పడ్డారు.

“చూశావా, తమ్ముడూ, ఈ వరదయ్య ఎంత కర్కోటకుడో! నిన్న లెక్కల్లో పదిరూపాయలు తక్కువయిందని నాకు తిండి కూడా పెట్టలేదు,” బాధగా అన్నాడు రామదేవుడు వాసుదేవుడితో.

“అవునన్నయ్యా! గంపల కొద్దీ కూరగాయల్ని మోసుకుపొమ్మంటాడే తప్ప, ఒక్క బండి కూడా కట్టించడు. రోజూ నాలుగు కోసుల దూరం బరువులు మోస్తూ వెళ్ళి

వస్తున్నా జాలి లేదు," అని తన గోడు చెప్పు కున్నాడు వాసు దేవుడు.

"పోనీలే. నాన్నగారన్నట్టు కష్టపడ్డవాడి కెప్పుడూ ఫలితం దక్కకుండా పోదు. మనకూ మంచి రోజులు వస్తాయి," అని తమ్ముణ్ణి ఊరడించాడు రామదేవుడు. రోజులు గడు స్తున్న కొద్దీ, అన్నదమ్ములిద్దరికీ పని మీద శ్రద్ధ కలగసాగింది. వ్యాపారంలోని మెలుకువలు అర్థంకాసాగాయి. వరదయ్య కూతుళ్ళు శ్రేష్ఠి రామదేవుణ్ణీ, శ్వేత వాసుదేవుణ్ణీ అభిమానంగా చూస్తుకోసాగారు. వరదయ్య నెలజీతం కింద కొంత సొమ్ము ఇవ్వడంతో దానిని జాగ్రత్తగా దాచుకున్నారు అన్నదమ్ములు.

ఆరు నెలల తరవాత వల్లభశ్రేష్ఠి, భార్యతో కలిసి విజయనగరం వచ్చాడు. తల్లిదండ్రుల్ని చూసిన అన్నదమ్ములిద్దరూ కన్నీటి పర్యం తమయ్యారు. ప్రయోజకులైన కొడుకులను చూసి తండ్రి కూడా సంతోషించాడు.


"మిత్రమా! పోయిన సొమ్ము దొరికింది. కష్టార్జితం ఎక్కడికీ పోదని అర్థమయింది. ఇక మా ఊరెళతాం. నీకు వేనవేల కృతజ్ఞతలు," అన్నాడు శ్రేష్ఠి వరదయ్యతో నర్మగర్భంగా.

"మీ కొడుకులతోపాటు కోడళ్ళను కూడా తీసుకువెళ్ళు, మిత్రమా! నా కూతుళ్ళకు ప్రయోజకులైన భర్తలు దొరికారు," అన్నాడు వరదయ్య నవ్వుతూ.

శ్రేష్ఠి అందుకు సంతోషంగా అంగీకరిం చాడు. పెళ్ళి జరిగిన మరునాడు, "నా బట్టల వ్యాపారం కన్నా, నీ బంగారం వ్యాపారం విలువైనది కదా? నా కన్నా నువ్వే మంచి వ్యాపారవేత్తవి. నువ్వే నీ కొడుకులను దారిలో పెట్టవచ్చుకదా? దొంగతనం జరిగిందన్న నెపం మీద, నా దగ్గరపనివాళ్ళను చేశావెందుకు?" అని అడిగాడు వరదయ్య వియ్యంకుణ్ణి రహస్యంగా.

"పెరటిమొక్క వైద్యానికి పనికిరాదంటారు కదా! నా దగ్గరున్నంతవరకు నా బిడ్డలకు కష్టించే తత్వంరాదని అర్థమయింది. అవ సరం ఉంటే తప్ప వాళ్ళు ఏపనికీ లొంగరని తెలిసింది. అందుకే ఈ యుక్తిని అమలు చేశాను," అన్నాడు వల్లభశ్రేష్ఠి.

తండ్రికి తగ్గ తనయులుగా, అనతికాలం లోనే రామదేవ, వాసుదేవులిద్దరూ రాయ్య పీఠంలో మంచిపేరు తెచ్చుకున్నారు.



ఒప్పించేవాడు

ఒకరోజు కొందరు గ్రావుస్థులు రచ్చబండ వద్ద కూర్చుని కబుర్లాడుకుంటున్నారు. ఉన్నట్టుండి బాలన్న అనే యువకుడికి తుమ్ములు మొదలైతే, ''ఈ మధ్య నాకు జలుబుచేస్తే గుంటగలవరాకు వూత్రలు వేసుకుంటే వెంటనే మటుమాయమయింది. మా ఇంటికెళ్ళి మాత్రలడిగి తీసుకో,'' అన్నాడు కావే శం. బాలన్న సిరేనని తువ్ముకుంటూ అక్కణ్ణించి వెళ్ళిపొయూడు.

''బాలన్న ఓపిట్టాన ఎవరి వూటా వినడు. వాణ్ణి భలే ఒప్పించావే!'' అంటూ ఓ పేద్దవుసిషీ కావే శాన్ని వెవ్చుకున్నాడు.

దాంతో కావే శం రెచ్చిపోయి, ''నాకీ బాలన్న ఓ లెక్కా? తాను పిట్టినకుందేటికి వూడే కాళ్ళనే వాణ్ణి కూడా నేను నా వూటలతో ఒప్పించగలను,'' అంటూ డంబాలు పలికాడు.

అప్పుడు పక్కనే ఉన్న రావే శం కలగజేసుకుని, ''ఎవరి సంగతో ఎందుకు? కంటికి కనిపిస్తే చాలు - నిజవుని ఒప్పుకునే నాలాంటి వాణ్ణి కూడా నేనిష్టపడితేనే ఒప్పించగలమా ఉదాహరణకు నావెనక ఉన్న రావిచెట్టును వేపచెట్టని ఇప్పటికిప్పుడు నా చేత ఒప్పించు చూద్దాం,'' అన్నాడు రామేశం.

రావే శం వెనకనున్నది నిజంగానే వేపచెట్టు కావడం వల్ల, ''నీ వెనక వున్నది వేపచెట్టయితే, రావిచెట్టంటావేమిటి?'' అంటూ చిరాకు పడి అటు వెళ్ళి, దాని ఆకులుకోసి తెచ్చి చూపాడు కావే శం. ''ఇవి వేపాకులే. కానీ ఆ ఆకులు నా వెనుక చెట్టువేనని ఎలా నవ్ముడం?'' అన్నాడు రావే శం. అప్పుడు కావే శం అక్కడున్న ఊరి పేద్దలను సాక్ష్యం చెప్పమన్నాడు. రామేశం ఒప్పుకోక, ''ఒప్పించాల్సింది నువ్వయితే, వాళ్ళ చేత చెప్పిస్తావేమిటి? ఐనా, చూసి తెలుసుకునేందుకు నా కళ్ళు నాకుండగా, ఇతరుల వూటలు వినాల్సిన అవసరం నాకేవుటి?'' అన్నాడు.

''ఐతే వెనక్కి తిరిగి చూడు. నీ కళ్ళు బావూటే అది వేపచెట్టని నీకే తెలుస్తుంది,'' అన్నాడు కావే శం ఉక్రోషంగా.

''ఇప్పుడు నాకు వెనక్కు తిరగాలనిలేదు. కావాలంటే ఆ చెట్టును తెచ్చి నా వుందుంచు. లేదా నన్ను ఒప్పించలేక పొయూనని ఒప్పుకో,'' అన్నాడు రావే శం. అంతా నవ్వారు.

రావే శం చేతిలో కావే శం భంగపడ్డాడు.

-'బాబి'






రాజుగారి పీడకల

దుర్భిక్షదేశపు రాజు దుర్ముఖుడు గాఢంగా నిద్రిస్తుండగా కలలో వికటాట్టహాసం వినిపించింది. ''ఓ రాజా, నీకు రోజూ సూర్యోదయాన్ని చూసే అలవాటు ఉంది కదా? ఈ రోజు శుక్రవారం. ఎల్లుండి ఆదివారం సూర్యోదయ సమయంలో నీకు మరణగండం ఉంది. ఆ గడువు దాటిందంటే నీకిక చావే లేదన్న మాటే!'' అంటూ కలలో ఒక కంఠస్వరం రాజును హెచ్చరించింది. రాజు ఉలిక్కిపడిలేచాడు. ఒళ్ళంతా చెమటలు పట్టగా, రాణిని మేల్కొలిపి తనకు వచ్చిన కలను గురించి చెప్పాడు. ''కలలు కలలే. అవి నిజమవుతాయని భయపడకండి. హాయిగా నిద్రించండి,'' అంటూ రాణి మాలినీదేవి అనునయించింది.

అయితే, మృత్యుభయం పట్టుకున్న రాజు, క్షణకాలం కూడా స్థిమితంగా ఉండలేకపోయాడు. అప్పటికప్పుడే సేనానిని పిలిపించాడు. మంత్రి వివేకవర్ధన్ను పిలిపించి, తనకు వచ్చిన పీడకలను వివరించాడు. ప్రమాదం నుంచి బయటపడడానికి ఉపాయాలు ఆలోచించమని ఆజ్ఞాపించాడు.

మంత్రికి ఏమీ పాలుపోలేదు. రాజు కలలో వినిపించిన మాటలను నిజమని నమ్మితే చేయగలిగిందేముంది అనుకున్నాడు. అయితే, రాజాజ్ఞ గనక, ఏదో ఒకటి చేయక తప్పదు. రాజపురోహితుణ్ణీ, రాజవైద్యుణ్ణీ రప్పించాడు. రాజు జాతక చక్రాన్ని పరిశీలించిన పురోహితుడు, గ్రహాలస్థితిగతులను లెక్కించి, రాజుకు ముంచుకు వచ్చే ముప్పేమీ లేదన్నాడు. రాజు నాడిని పరీక్షించిన వైద్యుడు ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నాడని చెప్పాడు. ఈలోగా సేనాని వచ్చి, ''మహారాజా, అంతఃపురమంతటా వెతికాం. ఒక్కరూ కనిపించలేదు. నగర వీధుల్లో అనుమానంగా కనిపించిన కొందరిని బంధించి విచారించాం. వాళ్ళెవరూ ప్రమాదకారులు కారని తేలింది,'' అన్నాడు.

పి. స్వర్ణకుమారి



అయినా, రాజుకు మనసు కుదుటపడ లేదు. ఆదివారం సూర్యోదయం దాటేవరకు తనకు ఎలాంటి ఆపదా రాకుండా చూడమని మంత్రిని పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నాడు. రాజు భయం పోగొట్టడానికి, మంత్రిగారు పేరుపొందిన భూత వైద్యుణ్ణి పిలిపించాడు. భూత వైద్యుడు ముగ్గులు వేసి, వాటి మధ్య పిండి బొమ్మలు ఉంచి వింత వింత శబ్దాలు చేస్తూ ఏవేవో పూజలు చేశాడు. ఆ తరవాత, "మహా రాజా! ఇక ఏ దుష్టశక్తీ తమరిని కొనగోట కూడా తాకజాలదు. నిర్భయంగా ఉండండి," అన్నాడు.

అయినా రాజు కొండచిలువనోట చిక్కిన జింకపిల్లలా మరణభయం నుంచి బయటపడలేక పోయాడు.

తెల్లవారి శనివారం వచ్చింది. రాజు అన్నపానీయాలు ముట్టుకోలేదు. రేపు సూర్యోదయం కాగానే తన ఆయువు మూడిపోతుందన్న ఆలోచన మనసులో సుడులు తిరుగుతూండగా మంత్రిని మళ్ళీ పిలిపించాడు. "రేపు సూర్యుడు ఉదయించకుండా అడ్డుకున్న వారికి అర్ధరాజ్యం ఇస్తానని రాజ్యమంతటా చాటింపు వేయించు," అని ఆజ్ఞాపించాడు.

ఆ మాట విన్న మంత్రి దిగ్భ్రాంతి చెందాడు. "సూర్యోదయాన్ని ఆపడం ఎవరి తరం? ప్రాణభయంతో రాజుకు మతి చెడింది," అనుకున్నాడు. అయినా రాజాజ్ఞ ప్రకారం చాటింపు వేయించాడు.

సాయంత్రం వ్యాపారికి, జ్ఞానశేఖరుడనే యువకుడు రాజు వద్దకు వచ్చి, "మహా రాజా! మీ చాటింపు విన్నాను. సూర్యోదయాన్ని అడ్డుకుని తమరిని ప్రాణాపాయం నుంచి తప్పించగలను," అన్నాడు.

రాజు ఆ యువకుణ్ణి ఆనందంతోనూ, విస్మయంతోనూ చూస్తూ, "సూర్యోదయాన్ని ఎలా అడ్డుకోగలవు?" అని అడిగాడు.

"అది మా కుటుంబ పరంపరాగతంగా సంక్రమించిన యోగవిద్య. అయితే, మీరు అందుకు ఓపిక చేయాలి," అన్నాడు యువకుడు.

"ఏమిటది?" అని అడిగాడు రాజు ఆత్రంగా.


"రేపు వేకువ జామునే లేచి, రాజభవనంలోని తమ శయ్యాగృహం తూర్పు వైపు కిటికీ మాత్రం తెరిచి ఉంచి, ఉదయాద్రి కేసి చూస్తూ కూర్చోండి. సూర్యోదయం మీకు కనిపించదు. అదేవిధంగా నగర వీధులలో

ఘంటానాదం వినిపించేంతవరకు నగర ప్రజలు ఒక్కరు కూడా ఇళ్ళ నుంచి వెలుపలికి రాకూడదని చాటింపు వేయించండి. ఇక మీరు నిర్భయంగా ఉండవచ్చు,'' అని అభయమిచ్చి ఆయన వెళ్ళిపోయాడు. రాజు మనసు కొంత తేలికపడింది.

మరుసటి రోజు వేకువజామునే రాజు దుర్ముఖుడు తన శయ్యాగృహం తూర్పు వైపు గది కిటికీ దగ్గర కూర్చుని, ఊపిరి బిగబట్టుకుని ఉదయాద్రివైపే చూస్తున్నాడు. తూర్పు కొండ వీధి చిక్కటి అడవిలోనుంచి కారుమేఘాల్లాంటి దట్టమైన పొగలు లేచి ఆకాశాన్ని కమ్ముకున్నాయి. గంటలు గడుస్తున్నా అలా పొగలు ఎగిసిపడుతూనే ఉన్నాయి. ఈలోగా సూర్యుడు ఉదయించే సమయం దాటిపోయింది. తాను ప్రాణాలతోనే ఉన్నానని నిర్ధారించుకున్న రాజు గండంనుంచి బయటపడ్డానన్న సంతోషంతో శయ్యాగృహం నుంచి వెలుపలికి వచ్చాడు. మరి కొద్దిసేపటికి తూర్పుదిక్కున పొగలు తొలగిపోగా ఆకాశంలో బారెడు పొద్దెక్కి కనిపించింది. అయినా, రాజుకు ఏమీ కాలేదు. మరణవార్త నగర వీధులలో ఘంటానాదం వినిపించడంతో, ప్రజలు తమ తమ ఇళ్ళనుంచి ఆనందోత్సాహాలతో వెలుపలికి వచ్చారు. అయితే, అర్ధరాజ్యం ఇమ్మంటూ జ్ఞానశేఖరుడు రాలేదు.

జ్ఞానశేఖరుడు రాడన్న నిజం మంత్రి వివేకవర్ధనుడికి మాత్రమే తెలుసు. ఎందుకంటే పెడకల వల్ల రాజుకు పట్టిపీడిస్తున్న భయాన్ని పోగొట్టడానికి, ఆయనే, జ్ఞానశేఖరుణ్ణి రాజు వద్దకు పంపి సూర్యోదయాన్ని ఆపివేయగలనని నమ్మింపజేశాడు. ఆ తరవాత నమ్మకస్థులైన అనుచరులతో వందల కొద్దీ బండ్లపైఎండు గడ్డిని నగరం చివరనున్న, తూర్పు కొండ అడవిలోకి తోలించాడు. ఆ గడ్డిపైనీటిని చల్లించి సూర్యోదయ సమయానికి కొంచెంముందు నిప్పు పెట్టించాడు. దానితో ఎగిసిపడ్డ పొగల్లో రాజుకు సూర్యోదయం కనిపించలేదు. ఆ విధంగా రాజు భయాన్ని పోగొట్టడంతో పాటు, పరమ వివేకి అయిన మంత్రి వివేకవర్ధనుడు ప్రజల మధ్య రాజు గౌరవానికి ఎలాంటి భంగం వాటిల్లకుండా కాపాడాడు.





గజరాజు


బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పరిపాలించే కాలంలో, కాశీనగరానికి కొంత దూరంలో ఒక వడ్రంగుల గ్రామం ఉండేది. అందులో అయిదు వందలమంది వడ్రంగులుండేవారు. సామాన్య ప్రజలకు అవసరమైన వస్తుసామగ్రిని తయారు చేయడంలో వాళ్ళు మంచి నేర్పరులు. వాటితోపాటు కలపతో పిల్లలు ఆడుకునే రకరకాల ఆటవస్తువులూ, అలంకార వస్తువులూ ఎంతో నాణ్యంగా తయారు చేసేవారు. వారు చిన్న చిన్న పడవలలో బయలుదేరి, దాపులనున్న అరణ్యానికి వెళ్ళి, అక్కడ చెట్లు పడగొట్టి, కలప కోసి, పడవలలో తెచ్చుకుంటూ ఉండేవారు.

ఆ కలప ఖర్చులు పోగానే తెచ్చుకోవడానికి మళ్ళీ అందరూ కలిసి అరణ్యానికి వెళుతూ ఉండేవారు.

ఈ అరణ్యంలోనే ఒక మూల ఒక ఆడ ఏనుగు ఉంటూ ఉండేది. ఒకనాడు అది దాపునున్న కొలనులో నీళ్ళుతాగి తిరిగి వస్తుండగా దాని కాలిలో పెద్దముల్లు దిగబడింది. దాని ఫలితంగా ఏనుగు కాలు వాచి సలుపు పెట్టనారంభించింది. అది ఎంత ప్రయత్నించినా ముల్లును తీయటం సాధ్యం కాలేదు. ఇలా అది కొన్ని రోజులు చెప్పరానంత బాధ అనుభవించింది. ఇంతలో దానికి వడ్రంగులు చెట్లు కొట్టే చప్పుడూ, కలప కోసే చప్పుడూ వినిపించింది. అది కుంటుతూ వారున్న చోటికి వెళ్ళింది.

ఏనుగును చూడగానే దానికేదో బాధ కలిగిందని గ్రహించి, వడ్రంగులు తాము చేసే పని కట్టిపెట్టారు. ఏనుగు వారి ముందు పడుకున్నది. దాని కాలు వాచి ఉండటం వల్ల అందులో ఏదో గుచ్చుకున్నట్టు తెలుసుకుని, వడ్రంగులు తమ ఉలులతో ఉపాయంగా ముల్లును బయటికి లాగి, అక్కడ లభించే ఆకుల పసరు పూసి గాయానికి చికిత్సచేశారు.

త్వరలోనే ఏనుగు కాలు బాగయింది. అది మొదలు ఆ ఏనుగు వడ్రంగులకు



ఎంతో కృతజ్ఞతతో సాయపడ సాగింది. అది పడిపోయిన చెట్లను తీసుకువచ్చేది, దుంగలను దొర్లించేది, కోసిన పలకలను నదిలో పడవల వద్దకు చేరవేసేది. ఆ యేటికాయేడు వడ్రంగులకూ ఏనుగుకూ మధ్య స్నేహం పెరిగింది. అందువల్ల వందలమంది వడ్రంగులూ తమ ఆహారంలో తలా కాస్త తీసి ఏనుగుకు పెట్టేవాళ్ళు.

కాలక్రమాన ఈ అడవి ఏనుగుకు ఒక పిల్ల కలిగింది. అది ఐరావతం జాతిది, తెల్లగా ఉండేది. ఆడ ఏనుగు ముసలిదై పోయాక, అది తన పిల్లను తెచ్చి వడ్రంగులకు అప్పగించి, తాను అరణ్యంలోకి వెళ్ళిపోయింది. ఇప్పుడీ తెల్ల ఏనుగు వడ్రంగులకు తోడ్పడుతూ, వారిచ్చే ఆహారాన్ని తింటూ, వారి పిల్లలను తన వీపుమీద ఎక్కించుకుని తిప్పుతూ, నదిలో స్నానం చేయిస్తూ ఉల్లాసంగా కాలం వెళ్ళబుచ్చుతున్నది. వడ్రంగులు ఆ ఏనుగు పిల్లను ఎంతో ప్రేమతో చూసుకుంటున్నారు.

అరణ్యంలో ఈ తెల్ల ఏనుగు ఉన్నదని తెలిసి, దాన్ని ఎలాగైనా పట్టుకుందామని బ్రహ్మదత్తుడు సపరివారంగా అరణ్యానికి వచ్చాడు.

వడ్రంగులు రాజును చూసి, ఆయన కలపకోసం వచ్చాడనుకుని, "మహారాజా, శ్రమపడి తామే వచ్చారెందుకు? కలప కావలిస్తే మేము తెచ్చి ఇవ్వకపోయామా?" అన్నారు చేతులు జోడిస్తూ.

"నేను కలపకోసం రాలేదు. ఈ తెల్ల ఏనుగు కోసం వచ్చాను," అన్నాడు రాజు.

"అయితే తీసుకు వెళ్ళండి!" అన్నారు వడ్రంగులు వినయంగా.

వారి సంభాషణ విన్న ఏనుగు పిల్లకు విచారం కలిగింది. తను రాజువెంట వెళితే, వడ్రంగుల పిల్లలను ఆడిస్తూ, సాయపడే వారెవరు? అందువల్ల అది ఎంతకీ అక్కడనుంచి కదలలేదు. రాజు వెంట వచ్చిన వారిలో ఒకడు, "మహారాజా, ఇది చాలా వివేకంగల జంతువు. దానిని తమతో తీసుకుపోతే ఈ వడ్రంగులకు నష్టం కలుగుతుంది. వారికి పరిహారం ఇస్తేనేగాని అది కదలదు!" అన్నాడు.

రాజు ఏనుగు నాలుగు కాళ్ళదగ్గిరా, తొండం దగ్గిరా, తోకదగ్గిరా ఒక్కొక్క లక్ష వరహాలు చొప్పున పెట్టి, వడ్రంగులను తీసుకోమన్నాడు. అప్పటికీ ఏనుగు అక్కడినుంచి కదలలేదు.


వడ్రంగుల భార్యలకూ, పిల్లలకూ బట్టలు పెట్టినాక అది కదిలి రాజు వెంట నగరానికి వెళ్ళిపోయింది.

ఏనుగును చక్కగా అలంకరించి మేళతాళాలతో నగరంలోకి తీసుకుపోయారు. వీధులన్నీ ఊరేగించారు. ప్రజలు ఆనందోత్సాహాలతో దానిని తిలకించారు. తరవాత దానిని ఒక ప్రత్యేకమైన శాలలో ఉంచారు. ఆహార విషయంలోనూ, ప్రత్యేక శ్రద్ధ కనబరచసాగారు. అది పట్టపుటేనుగు అయింది. చక్కగా అలంకరించబడిన దాని మీద రాజుగారు తప్ప ఇంకెవరూ ఎక్కటానికి వీలు లేదు.

ఈ ఏనుగు వచ్చాక కాశీరాజ్యం చాలా విస్తరించింది. సిరిసంపదలతో తులతూగసాగింది. రాజ్య ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లారు. దాని ప్రభావం వల్ల ఎంతటి బలవంతులైన రాజులు కూడా కాశీరాజుకు ఓడిపోయారు.

కొంత కాలానికి రాజు భార్య గర్భవతి అయింది. ఆమె కడుపున బోధిసత్త్వుడు ప్రవేశించాడు. ఇంకొక వారానికి రాణి ప్రసవిస్తుందనగా రాజు చనిపోయాడు. ఇదే మంచి సమయమనుకుని కోసల దేశపు రాజు తన సైన్యాలతో కాశీరాజ్యంపైకి దండెత్తి వచ్చాడు.

ఏం చెయ్యాలో మంత్రులకు పాలుపోలేదు. వారు చాలాసేపు తమలో తాము చర్చించుకుని, చివరకు కోసలరాజుకు ఈ విధంగా కబురు పంపారు: "మా రాణీగారు ఒక వారం లోపల ప్రసవిస్తుంది, ఆమె ఆడపిల్లను కన్నట్లయితే మీరు వచ్చి కాశీరాజ్యాన్ని ఆక్రమించుకోండి. మగపిల్లవాడు కలిగిన పక్షంలో మేము మీతో యుద్ధం చేస్తాం!"



కోసలరాజు ఈ కబురు అందుకుని, వారం రోజులు గడువిచ్చాడు.

వారం గడవగానే మహారాణి బోధిసత్వుణ్ణి ప్రసవించింది. కాశీసేనలు కోసలసేనలతో యుద్ధానికి తలపడ్డాయి. కాని యుద్ధంలో కోసలసేనలదే పైచేయిగా కనిపించింది. అప్పుడు మంత్రులు మహారాణి వద్దకు వెళ్ళి, "అమ్మా, మన పట్టపుటేనుగు యుద్ధరంగంలో ప్రవేశిస్తేనే గాని మనకు విజయం చేకూరదు. కాని మహారాజు మరణించినది మొదలు ఏనుగు నిద్రాహారాలు మాని దుఃఖంలో మునిగివున్నది," అని విన్నవించారు.

ఈ మాటలు వింటూనే మహారాణి పురిటి మంచం మీదనుంచి లేచింది. తన కుమారుడికి రాజోచితమైన దుస్తులు తొడిగింది. ఆమె తన కుమారుణ్ణి ఏనుగు కాళ్ళ ముందు పెట్టి నమస్కారం చేసి, "గజరాజా, నీ యజమాని పోయినందుకు విచారించవద్దు, ఇదిగో నీ నూతన యజమాని! వీడి శత్రువులు యుద్ధరంగంలో చెలరేగుతున్నారు. నీవు ఇప్పుడే వెళ్ళి వారిని ఓడించు; లేదా నీ కాళ్ళకింద ఈ శిశువును తొక్కి చంపెయ్యి," అన్నది.

అంతవరకూ విచారంగా ఉన్న ఏనుగు పిల్లవాడి శరీరాన్ని తన తొండంతో మృదువుగా తడిమింది. అతణ్ణి తొండంతో ఎత్తి తన శిరస్సు మీద పెట్టుకున్నది. తరవాత అతణ్ణి తల్లి చేతుల్లో పెట్టి యుద్ధరంగానికి కదిలిపోయింది.

ఏనుగు భీకరంగా ఘీంకరిస్తూ వాయువేగంతో తమ పైకి వచ్చి పడుతూండటం చూసి, కోసల సైనికుల గుండెలు అవిసిపోయాయి. వారు చెల్లాచెదరుగా పారిపోసాగారు. ఏనుగు నేరుగా కోసలరాజు వద్దకు వెళ్ళింది. అతణ్ణి తొండంతో పట్టి తీసుకు వచ్చి రాజకుమారుడి పాదాల వద్ద పడవేసింది. కోసలరాజు పసివాడి కాళ్ళు అంటుకుని క్షమాపణ వేడుకున్నాడు. కాశీ మంత్రులు అతనికి ఎట్టి అపకారమూ చేయక, అతని దుశ్చర్యను క్షమించి తన దేశానికి తిరిగి పోనిచ్చారు.

బోధిసత్వుడు ఏడేళ్ళవాడయ్యే దాకా ఏనుగు కాశీరాజ్యాన్ని కాపాడింది. తరవాత బోధిసత్వుడు సింహాసనానికి వచ్చి ఆ ఏనుగును తన పట్టపుటేనుగు చేసుకుని, రాజ్యపాలన చేశాడు.





రామాయణం

వీధిలో పౌరులందరూ దైన్యంతో నిలబడి చూస్తున్నారు. కొందరు రథం వెనక పరిగెత్తుతున్నారు. కొందరు రథం పిక్కలు పట్టుకుని వేళ్ళాడుతున్నారు. కొందరు రథానికెదురుగా వచ్చి సుమంత్రుణ్ణి, "మళ్ళీ ఎప్పటికి చూస్తామో, కాస్సేపు చూడనివ్వయ్య. రథం మెల్లిగా తోలు, బాబూ!" అని బతిమాలారు.

ఉన్నట్టుండి దశరథుడు, "నేను రాముణ్ణి చూడాలి!" అంటూ తన ఇంటి నుంచి బయటికి వచ్చి వీధిన పడ్డాడు. ఆయనతో బాటు ఆయన భార్యలు కూడా వీధి వెంట పరిగెత్తసాగారు.


"సుమంత్రుడా, రథం కాస్త ఆపు" అని కేక పెట్టాడు దశరథుడు. ఆయన కొంత దూరం పరిగెత్తి పడిపోయాడు.

వెనక్కు తిరిగి చూస్తున్న రాముడికీ దృశ్యం దుర్భరమైంది. అతను సుమంత్రుడితో, "రథం వేగంగా తోలు. ఈ దుఃఖాన్ని ఎంత సహించగలను? ఎలా చూడటం? అంతగా మహారాజు అడిగితే, జనం చేసే గోలలో ఆయన కేక వినిపించలేదని చెప్పు," అన్నాడు.

రాముడు రథాన్ని వెన్నంటి వచ్చేవారి వద్ద సెలవు తీసుకున్నాక సుమంత్రుడు గుర్రాలను వడిగా తోలాడు.

దశరథుడితో మంత్రులు, "మహారాజా, వాళ్ళు త్వరగా రావాలనుకున్నట్టయితే వారిని ఎక్కువ దూరం సాగనంపి రాకూడదు," అని చెప్పారు. దశరథుడి శరీరమంతా చెమటలు దిగగారుతూ, భార్యలతో సహా అక్కడే నిలబడి, క్రమంగా దూరమై పోతున్న రథాన్ని చూశాడు.

రాముడు వనవాసానికి బయలుదేరి వెళ్ళిపోవటంతో దశరథుడి అంతఃపురం రోదన



ధ్వనులతో నిండిపోయింది. దానితోబాటే అయోధ్యా నగరమంతా పాడు పడినట్టుగా పోయింది. ఎక్కడి పనులక్కడ ఆగిపోయాయి. జనులంతా ఏదో ఉపద్రవం జరిగిపోయినట్టుగా విస్తుపోయారు.

రాముడి వెనుక కొంతదూరం వెళ్ళి దారిలో పడిపోయిన దశరథుణ్ణి కౌసల్యా, కైకేయీ చెరొక చెయ్యీ పట్టుకుని నిలబెట్టారు. దశరథుడు కైకేయితో, ''నన్నంటకు. నేను నీ భర్తను కాను. నిన్ను విడిచి పెట్టేశాను. నీ కొడుకు నాకు తిలోదకాలిస్తే అవి నాకు ముట్టవు'' అన్నాడు.

అయినా రాముడి కోసం ఇంకా విపరీతంగా ఏడుస్తూ కౌసల్య ఇంటికి వచ్చేశాడు.

ఆ రాత్రి రాముడి కోసం విలపించే కౌసల్యా దశరథులను సుమిత్ర తగిన విధంగా ఊరడించింది.

ఈ లోపల సీతా రామ లక్ష్మణులెక్కిన రథం సూర్యాస్తమయ వేళకు తమసా నదీ తీరం చేరింది. పౌరజనులు అక్కడిదాకా రథాన్ని వెంబడించి వచ్చారు. వారు రాముణ్ణి అరణ్యవాసం వెళ్ళవద్దని నిర్బంధం చెయ్యసాగారు. రాముడెన్ని చెప్పినా వారు ఏమాత్రం వినిపించుకోలేదు.


సుమంత్రుడు గుర్రాలను విప్పి, కడిగి, నీరు తాగించి, నది ఒడ్డున తిరగనిచ్చి, తరవాత కట్టివేసి మేత పెట్టాడు. సుమంత్రుడూ, లక్ష్మణుడూ తయారు చేసిన ఆకుల పక్క మీద పడుకుని రాముడూ, సీతా నిద్రపోయారు. సుమంత్రుడూ, లక్ష్మణుడూ రాత్రి అంతా కబుర్లతో గడిపారు.

రాముణ్ణి వెంబడించి వచ్చిన పౌరులు కూడా నది ఒడ్డునే నడుములు వాల్చి నిద్రపోయారు.

తెల్లవారుతూండగా రాముడు లేచి, ఇళ్ళూ వాకిళ్ళూ విడిచిపెట్టి చెట్ల కింద నిద్రపోతున్న పౌరులను చూసి, లక్ష్మణుడితో, ''వీరంతా లేవకముందే మనం రథమెక్కి సాగిపోవటం మంచిది. లేకపోతే వీరు మనని వదలరు. మనతోపాటే వచ్చేస్తారు,'' అన్నాడు.

సుమంత్రుడు రథం సిద్ధంచేసి తెచ్చాడు. రాముడు సుమంత్రుడితో, ''రథాన్ని అన్నివైపులా తిప్పి తీసుకురా. అప్పుడు జనం మనం వెళ్ళిన జాడ తెలుసుకోలేక పోతారు,'' అన్నాడు.

సుమంత్రుడు రథాన్ని అలాగే తిప్పి తెచ్చాక సీతా రామ లక్ష్మణులు దానిపైనెక్కి కూర్చుని ఉత్తరంగా బయలుదేరారు.



తెల్లవారి జనం నిద్రలేచి చూస్తే రథం లేదు, సెతా రావు ల్మణు లు లేర్ర. తవు న్న వంచించిన నిద్రనూ, దైవాన్నీ తిట్టుకుంటూ వార్ర అయోధ్యకు తిరిగి వెళ్ళారు.

తెల్లవారే సిరికే రావ్రు డి రథం చాలా ధూ రం వెళ్ళిపోయింది. అది దక్షిణ కోసల దేశాన్ని గడిచి, కోసిలకు ద ిణంగా ప్రివ హించే గంగానదిని చేరవచ్చింది. గంగా నది సివ్రీ పొస శ ంగిబేర మిుతవు సే చోట స్రు వు ం త్రు ఢు ఒక పేద్ద గార చెట్టు కింద రథాన్ని నిలిపీ, గ్ర ర్రాలన్ర విప్పి, వాటికి ప్రే తపేట్టాడ్రు. సెతా రామ లక్ష్మణులు చెట్టు కింద కూచు న్నారు.

ఇంతలో గ్ర హ్రు డనే బోయ్రు రాజు, రావ్రు డికి వు ంచిస్నుహిత్రు ఢ్రు, రావ్రు డి రాక గ్ర రించి తెలిసీ, తన వు ంత్రు లతోనూ, కుల పేద్దల తోనూ చూ డ వచ్చాడు. అతన్ని ధూ రాన చూ స్తూనే రావ్రు ఢు ల్మణు డితో కూడా ఎద్రు ర్రు వెళ్ళి, గుహ్రు ణ్ణి అలింగనం చేస్రు కు న్నాడ్రు. గ్ర హ్రు ఢు విచారంతో, "రావూ, ఇదే అయోధ్య అను కో! నీమఅతిథిగా రావటం నా అద ష్టం," అన్నాడు.

తరవాత గ్ర హ్రు ఢు రావ్రు డికీ, ల్మణు డికీ, సెతకూ వు ంచి భోజనం సీద్ధంచేర్ర్రు ంచి, "రావూ, నీకు ఏ లోపిమ్రూ జరగద్రు. ఈ రాజ్యాన్ని నీవే ఏల్రు తూ ఉండిపో," అన్నాడ్రు. రావ్రు ఢ్రు అతన్ని గాఢంగా ఆలింగనం చేసు కుని, "గ్ర హా, నా కోసింకాలి నడకన వచ్చామా అంతకన్న ఇంకేం కావాలి? నీ రాజ్యం నీవే ఏల్రు కో. నేన్రు నారబట్టల్రు ధరించి అరణ్య వాసం చెయ్యకతప్పిద్రు," అని నచ్చచెప్పాడు.

ఆ రాత్రి రాముడూ, సీతా ఆ గారచెట్టు కిందనేపిడ్రు కుని నిద్రపొయూ ర్రు. వారికి ర్గా వే ల్రు కుని ఉన్న ల్మణు డితో గ్ర హ్రు ఢ్రు, "నాయ్రు నా, నీమకూడా పిడ్రు కుని విశ్రాంతి తీస్రు కో. తెల్లవార్లూ వ్రీ కు వే వ్రు కామిూ ఉంటాంలే. అరణ్యంలో ఉండే వూ కిది పిరిపాటే," అన్నాడ్రు. కాని ల్మణు ఢు అలా చెయ్యక గ్ర హ్రు డితో తెల్లవార్లూ వే ల్రు కుని కూచ్రు ని, జరిగినదాన్ని గ్ర రించీ, జరగబోయ్రే దాన్ని గ్ర రించీ వూ ట్లాడాడ్రు. అంతా విని గ్ర హ్రు ఢు చాలా దిగ్ర ల్రు పిడ్డాడ్రు.

ఆ రాత్రి గడిచి వ్రు ర్నాడ్ర దవ్రు ం రావ్రు ఢ్ర కోర్ర్రు ల కూతలకూ, నెమళ్ళ కూతలకూ వే ల్కొన్నాడ్ర. అతన్ర ల్మణు డితో, "సూ ర్యో దవ్రు ం అమ్రుతున్నది. వ్రు నం గంగానది దాటి వెళ్ళిపోదాం," అన్నాడు. లక్ష్మణుడు వెళ్ళి బోయ్రు రాజైన గ్ర హ్రు ణ్ణీ, సారథి అయ్రు న

సు వు ంత్రు ణ్ణీపీలు చు కు వచ్చాడు . రావు డు గు హు డితో తావు గంగానది దాటాలని చెప్పాడు.


గు హు డు తనవు నుషు లను పింపీ గంగ దాటటానికి వు ంచి పిడవనూ , నావికుణ్ణీ సిద్ధంచెయ్యమన్నాడు.


రావు డు సు వు ంత్రు డితో, ''సారథీ, నీ వీక నగరానికి తిరిగి వెళ్ళు. మా తండ్రిగారి తోనూ , తల్లులతోనూ వూ ేవు ం గు రించి తెలిపీ, పిధ్నాలు గేళ్ళూ తీరగానే తిరిగి వస్తా వు ని చెప్పి. తరవాత భరతు ణ్ణి వే నవూ వు ఇంటి నుంచి తీసు కు వచ్చి రాజ్యాభిషుకం చేయ్యి ంచు ,'' అన్నాడు .

సు వు ంత్రు డు , ''రావూ , రణరంగంలో యోధుడు పిడిపొగా సారథి ఉత్త రథాన్ని తీసు కుపొయ్యి నట్టు గా, వీ రు వు గ్గ రూ ఎక్కి వచ్చిన రథాన్ని ఖాళీగా అయోధ్యకు తీసు కుపొతే ప్రజల గుండెలు పగలవా? ఉత్త రథంతో తిరిగి వెళ్ళి వీ తల్లులకు నా మొహం ఎలా చూ పించను ? నేను కూడా ఈ పిధ్నాలు గేళ్ళూ వీ వెంటనేఉండివీ కు అడవి లోని ఫలాలను తెచ్చి పేడు తూ ఉంటాను ,'' అన్నాడు .

''అలా కాదు , సారథీ. నీ వీక్కడే ఉండి పొతే మేము అరణ్యానికి వెళ్ళినట్టు కైకేయికీ, తవు ఆజ్ఞ పాలించినట్టు తండ్రిగారికీ ఎలా తెలు స్తుంది? కనుక, నీవు తిరిగి వెళ్ళి తీరాలి,'' అన్నాడు రావు డు .

తరవాత రావు డి కోరికప్రైగు హు డు వు ర్రిపాలు తెచ్చాడు . దానితో రావు లక్ష్మణు లిద్దరూ వు నులలాగా జడలు కట్టు కున్నారు . లక్ష్మణు డు సెతను వు ందు గా పిడవలోకి





ఎక్కించి తరవాత తాను కూడా ఎక్కాడు. రాముడు గుహుడికి వీడ్కోలు చెప్పి ఆఖరున పడవలో ఎక్కికూచున్నాడు. గుహుడి బంధుమిత్రులు తెడ్లువేసి పడవను గంగకు అడ్డంగా నడిపారు. పడవ నడి ప్రవాహంలో ఉండగా సీత గంగకు నమస్కరించి, "గంగాదేవీ, పద్నాలుగేళ్ళ అనంతరం మేము క్షేమంగా తిరిగి వచ్చేటప్పుడు బ్రాహ్మణులకు లక్ష గోవులూ, వస్త్రాలూ దానం చేస్తాను, అన్నదానం చేస్తాను. నీకు నైవేద్యం పెడతాను. నీ గట్టున ఉండే అన్ని దేవాలయాలకూ మొక్కుతాను. మేము సుఖంగా తిరిగి వచ్చేటట్టు అనుగ్రహించు," అని భక్తితో మొక్కుకున్నది.

త్వరలోనే పడవ గంగ యొక్క దక్షిణపు గట్టు చేరింది. సీతారామలక్ష్మణులు వత్స దేశంలో అడుగు పెట్టి కాలినడకన బయలుదేరారు. ముందు లక్ష్మణుడూ, అతని వెనక సీతా, సీత వెనకగా రాముడూ–ఈ విధంగా వారు నడక సాగించారు.

గంగ ఉత్తరపుగట్టున నిలబడి ఉన్న సుమంత్రుడు వారు కనపడకుండా వెళ్ళిన దాకా చూసి కంటతడి పెట్టుకున్నాడు.

రామలక్ష్మణులు ఆ రోజు చుట్టుపక్కల చెట్లకు కాచిన మధుర ఫలాలను తిని ఆకలి తీర్చుకుని, ఆ రాత్రికి ఒక చెట్టు కింద చేరారు. తన స్థితి తలుచుకుని రాముడు వశం తప్పి మాట్లాడసాగాడు.

ఇదే అరణ్యవాసానికి మొదటిరాత్రి. ఇక నుంచీ సుమంత్రుడు కూడా తోడుండడు. నిద్రపోకుండా మేలుకుని ఉండి తానూ, లక్ష్మణుడూ సీతను జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఇప్పుడు తండ్రి దశరథుడు పుట్టెడు దిగులుతో పడుకుని ఉంటాడు. ఆయనను తీరని శోభకలిగించిన కైకేయికి మాత్రం చాలా సంతోషంగా ఉంటుంది. భరతుడు మహారాజుగా, సుఖంగా రాజ్యమేలు తాడు గద! అసలు ఈ కైకేయి దాపరించింది దశరథుడి కీడుకూ తనను అడివికి పంపటానికీనూ! సుకుమారి అయిన సీత తన కారణంగా ఇడుముల పాలు కావలసివచ్చింది. అమ్మ ఏ జన్మలోనో తల్లీ కొడుకులకు ఎడబాటు కలిగించి ఉంటుంది. తాను తలుచుకుంటే, ఒక్క అయోధ్య ఏమిటి, భూమండలమంతా జయించ గలడు! తండ్రి మాటకు లోబడి, ధర్మం కోసం పట్టాభిషేకం మానుకున్నాడు గాని! అయినా, తానొకటి తలిస్తే విధి ఒకటి తలిచింది. ఇందులో ఎవరిని నిందించీ ప్రయో

జనంలేదు. అంతా విధిప్రికారవే జరు గు తు ంది. ఎంతటి వారైనా విధికి తలవొగ్గక తప్పదు!

రావు డికి నిద్ర రాలేదు. అతను కన్నీరు కార్చస్తూ ఇదే ధోరణిలో వూ ట్లాడు కు పోతూ ఉండటం చూ సీ ల క్ష్మణు డు అతన్ని ఊరడిం చాడు. ఆ వూ టలతో రావు డి వు నసు కాస్త స్థిమి తపిడి, వనవాసి దీ ౕ అతనిలో ద ఢ పిడింది. పక్కనే ఒక మర్రిచెట్టు కింద లక్ష్మ ణు డు ఆకులు పిరిచి పిక్క సీద్ధం చేశాడు. సెతారావు లు ఆ రాత్రికి ఆ పిక్కపేృ పిడు కు న్నారు.

తెల్లవారు తూ నే వు ుగ్నరూ లేచి గంగా యు వు నా సంగమమైన ప్రయాగ కేసి నడి చారు. అక్కడ భరద్వాజవు ని ఆశ్రవు ం ఉన్నది. వారు ఆశ్రవు ం చేరేసిరికి స్రూ ర్యాస్తి వు యు వు ు ంది. రావు డు భరద్వాజుడితో క్లుప్తింగా తన కథ చెప్పుకున్నాడు.

''అమాు, నీ తండ్రి నిన్ను అకారణంగా అడవుఅకు పింపాడని విన్నాను. నీ విక్కడికి వచ్చావుగనక నిన్ను చూ డగలిగాను. ఈ ఆశ్రవు ంలోనే ఒక పిర్ణశాల వేసు కుని పిధ్నాలు గేళ్ళూ ఇక్కడే ఉండిపొవచ్చు. ఇక్కడ నీకు సు ఖంగా ఉంటు ంది. ఈ ప్రిదేశం కూడా చాలా పవిత్రమైనది,'' అన్నాడు భరద్వా జుడు.

దానికి రావు డు, ''వు నీంద్రా, వే వీ ఆశ్రవు ంలో ఉన్నావు ని తెలిస్తు వూ ప్రిజలు నన్ను చూ సీ పొవటానికి సు లు మూగా వస్తూ పోతూ ఉంటారు. అందు చేత ఇంకా ధూ రంగా, వూ కు వాసయోగ్యమైన ప్రిదేశం ఉంటే చెప్పండి. సెత తండ్రి ఇంట ఎంతో సు ఖంగా పేరిగినది. ఆమెకు చూడ ముచ్చటగా ఉండే చోటు చెప్పారంటే, అక్కడే ఆశ్రవు ం నిర్మించు కుని ఉండి పొతావు,'' అన్నాడు.

''ఇక్కడ ఉండటం ఇష్టింలేక పొతే ఇక్క డికి పిదికోసు ల ధూ రాన చిత్ర కూట వు నే కొండ ఉన్నది. అది చాలా రమ్యమైన ప్రదేశం. ఆ పిర్వతంవీ దకొండవు చ్చులూ, కోతు లూ, ఎలు గు బంట్లూ ఉంటాయి. కొన్ని వేల ఏళ్ళుగా బు షు లు అక్కడ తపిస్సు చేసు కుంటు న్నారు. అది మీకు అనువైన ప్రదేశం. అక్కడ ఆశ్రవు ం ఏర్పాటు చేసు కోవచ్చు,'' అన్నాడు భరద్వాజుడు.





ఉచితసలహాలు

నారయ్యకు తాతలనాటి పూరిపాక ఒకటి ఉన్నది. దానిని అనుకుని విశాలమైన పెరడు ఉన్నది. నారయ్య ఆ పెరట్లో అరటిపిలకలు నాటాడు. అరటితోట ఏపుగా పెరిగి పచ్చగా, కంటికి ఇంపుగా ఉన్నది.

ఒక రోజు ఉదయం నారయ్య అరటి తోటలో కాలువలు సరిచేస్తూ ఉండగా జమీందారు గారి పాత గుర్రపుబండి వచ్చి ఆగింది. అది చూసి నారయ్య ఆశ్చర్యపడుతూ ఉండగా, బండిలో నుంచి జమీందారు గారి భార్య దిగి, నారయ్యను పిలిచింది.

నారయ్య హడావిడిగా మట్టిచేతులు కడుక్కుని, పైపంచతో తుడుచుకుంటూ వచ్చాడు.

ఆమె అతని పేరు అడిగి తెలుసుకుని, "చూడు. నారయ్యా, పెరటితో సహా నీ పాకను నాకు అమ్ముతావా?" అని అడిగింది.

నారయ్య ఆశ్చర్యపోతూ జవాబు చెప్పలేదు. జమీందారు గారి భార్యకు తన పూరి పాకతో ఏం పనో అతనికి అంతు బట్టలేదు.


"డబ్బు గురించి సందేహించకు, ఐదు వందలు ఇస్తాను," అన్నదామె.

నారయ్య తన చెవులను తానే నమ్మలేకపోయాడు. ఆ పూరిపాకను ఎవరూ రెండు వందలు కూడా ఇయ్యరు. అందుచేత, ఆమె ఐదు వందలు అనేసరికి అతని నోట మాట రాలేదు.

అతను మాట్లాడక పోవటం చూసి జమీందారు గారి భార్య, ఆమొత్తం చాలలేదు కాబోలు అనుకుని, "సరే, ఏడు వందలు ఇస్తాను. మరి మాట్లాడకు," అన్నది.

నారయ్యకు మూర్ఛ వచ్చినంత పని అయింది. ఏడు వందల రూపాయలు అది పెట్టి ఎంత వ్యాపారమైనా చేసుకోవచ్చునని అతను ఆలోచనలో పడ్డాడు.

అప్పటికీ నారయ్య సరేననకపోయే సరికి, జమీందారు గారి భార్య విసిగిపోయి, "ఆఖరి మాట! వెయ్యిరూపాయలిస్తాను. నీ పాక



ఇస్తావో ఇయ్యవో ఇప్పుడే చెప్పెయ్యి,'' అన్నది.

నారయ్య అంగీకరించినట్టు తల ఊపి, ''అమ్మగారూ, సాయంత్రం లోపల మేం పాకను ఖాళీచేసిపోతాం. సాయంత్రం మీరు దాన్ని స్వాధీనం చేసుకోవచ్చు,'' అన్నాడు.

''సాయంత్రం డబ్బు ఇచ్చి మనిషిని పంపిస్తాను,'' అని జమీందారు గారి భార్య బండి ఎక్కి వెళ్ళిపోయింది.

ఆవిడ అలా వెళ్ళగానే నారయ్య తన భార్యను ఉద్దేశించి, ''మన పంట పండిందేవ!'' అంటూ ఎగిరి గంతు వేశాడు.

జమీందారు గారి బండి నారయ్య పాక ముందు ఆగిన క్షణం నుంచీ ఇరుగు పొరుగుల వాళ్ళు అంతా శ్రద్ధగా వింటూనే ఉన్నారు. వాళ్ళు అందరూ నారయ్య దగ్గిరికి వచ్చి, ''పాకను నిజంగానే జమీందారు గారికి అమ్మేస్తావేమిటి?'' అని వింతగా అడిగారు.

''వెయ్యి రూపాయలు వస్తూంటే అమ్మక ఏం చేస్తాను?'' అన్నాడు నారయ్య.

''నీ తెలివి తెల్లవారినట్టే ఉన్నది! నీ ముష్టి పాకను వెయ్యిరూపాయల ధర ఎందుకు పలికిందో ఆలోచించాలా, వద్దా? ఆవిడగారు ఏ లాభమూ చూసుకోకుండానే అంత డబ్బు ఇస్తున్నదా? నీ పెరట్లోనో, పాకలోనో ఏదో నిధినిక్షేపం ఉన్నట్టు ఆవిడకు రూఢిగా తెలిసే ఉండాలి. నువ్వు వెర్రివెధవవు కనుక అమ్మెయ్యటానికి సిద్ధపడ్డావు! ఏ పరిస్థితిలోనూ నువ్వా పాకను అమ్మకు. ఆ నిధినిక్షేపమేదో నువ్వే తవ్వి తీసుకో. ముష్టి వెయ్యిరూపాయలకు ఆశపడకు,'' అని నలుగురూ నారయ్యకు ఉచిత సలహాలు ఇచ్చి, ఉక్కిరిబిక్కిరి చేసి, వెళ్ళిపోయారు.

ఈ సలహాలు నారయ్యకు నచ్చాయి. అతని భార్య కూడా, ''వాళ్ళు చెప్పినది నిజమే. రేపు కూతురికి పెళ్ళి చెయ్యబోతూ ఆవిడ వెయ్యిరూపాయలు పెట్టి ఈ పాక ఎందుకు కొంటుంది? కూతుర్ని ఇందులో గృహప్రవేశం చేయిస్తుందా?'' అన్నది.

సాయంత్రం జమీందారు గారి మనిషి డబ్బు తీసుకుని వచ్చినప్పుడు, భార్యా భర్తలిద్దరూ పాకను అమ్మే ఉద్దేశం మానుకున్నామన్నారు. అతను వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి లాంతరు వెలుగులో నారయ్య పెరట్లోని అరటిచెట్లన్నీ పెకిలించేసి, పెరడంతా లోతుగా తవ్వి చూశాడు. ఏమీ దొరకలేదు. పాక లోపల తవ్వినా ఏమీ లేదు. కప్పంతా పెకి చూసినా ఫలితం లేకపోయింది.

తెల్లవారింది. "బంగారంలాంటి బేరం చెడగొట్టుకున్నాం," అన్నాడు నారయ్య ఏడుపు గొంతుతో.

"ఇప్పుడైనా మించిపోయిందేముందీ, మళ్ళీవెళ్ళి ఆవిడతో పాకను అమ్ముతామని చెప్పు. ఐదు వందలు ఇస్తానన్నా సరేనని ఒప్పుకో," అన్నది నారయ్య భార్య.

నారయ్య జమీందారుగారి ఇంటికి వెళ్ళి, జమీందారు గారి భార్యతో, "బుద్ధి లేక, నలుగురి సలహాలూ విని, పాకను అమ్మనని చెప్పాను. ఇప్పుడు అమ్మాలనుకుంటున్నాను. మీకు తోచిన ధర ఇప్పించండి," అన్నాడు.

ఆమె చిన్నగా నవ్వి, "ఇంక నీ పాక నాకు దేనికీ? పందెం ఎలాగూ ఓడాను," అంటూ ఆమె తనకూ, జమీందారు గారికీ మధ్య పందెం మాట చెప్పింది:

జమీందారు గారి బండి తాత ముత్తాతల నాటిది. ఆమె కాపరానికి వచ్చినప్పటి నుంచీ జమీందారు గారి చేత కొత్త బండి కొనిపించాలని ప్రయత్నిస్తున్నది. కాని జమీందారుకు పాతబండీ అంటే ప్రాణం. ఆయన తాత ముత్తాతలందరూ అందులోనే ఊరేగారు.

"పూర్వీకుల నుంచి వస్తున్న వస్తువును ఎవరూ వదులుకోరు. చివరకు, ఊరి చివర అరటిపిలకలు నాటిన వాడు కూడా తన తాత ముత్తాతల నాటి పాకను వదులుకోడు. నిలువెత్తు ధనం పోసినా వాడు దాన్ని అమ్మడు. కావలిస్తే అడిగి చూడు!" అన్నాడు జమీందారు.

దాని మీదట ఇద్దరూ వెయ్యేసి రూపాయలు పందెం వేసుకున్నారు. ఆ పందెం ఓడిపోయింది జమీందారు భార్య.

"పందెం గెలుస్తానన్న ధైర్యంతోనూ, జమీందారు గారి చేత కొత్త బండి కొనిపించాలన్న పట్టుదలతోనూ వెయ్యిరూపాయలు నీకిస్తానన్నాను. మళ్ళీ ఊళ్ళో వాళ్ళ ఉచిత సలహాలు విని నా ఆశలన్నీ నట్టేట ముంచావు. నీకు తెలుసా? నీకు సలహాలిచ్చిన వాళ్ళే నా దగ్గిరికి వచ్చి తమ ఇళ్ళను ఏడు వందలకే ఇస్తామన్నారు! నలుగురి మాటలూ విని నష్టపోయావు. ఇకనైనా బుద్ధి తెచ్చుకో. వెళ్ళు," అన్నది జమీందారు గారి భార్య.

నారయ్య తలవంచుకుని ఇంటి దారి పట్టాడు.



శత్రువీరభయంకరుడు

భద్రగిరి, కొండకోన అనేవి ఇరుగు పొరుగు రాజ్యాలు. తరతరాలుగా వాటిని పాలించిన రాజుల మధ్య ఆరని శత్రు భావం అప్పుడప్పుడూ రక్తపాతానికి దారి తీస్తుండేది. రెండు రాజ్యాల రాజులూ ధైర్యవంతులేకాక, యుద్ధవ్యూహంలో ఆరితేరినవారు కావడంతో, సైనిక నష్టమే తప్ప ఎవరూ విజయాన్ని సాధించలేకపోయేవారు.

ఇలాంటి పరిస్థితుల్లో, తండ్రి మరణంతో భద్రగిరి రాజ్యాధికారానికి వచ్చిన రణమల్లు, కొండకోనను ఎంత సైనిక నష్టానికైనా ఓర్చి జయించి తీరాలన్న పట్టుదలతో, ఆ రాజ్యం మీద యుద్ధం ప్రకటించాడు.

వారం రోజుల్లో రెండు దేశాల సైన్యాలు, సరిహద్దుల్లో మోహరించాయి. ఇక యుద్ధం ప్రారంభం కానున్న సమయంలో, భద్రగిరి సైన్యంలో చిన్న దళాధిపతిగా ఉన్న శౌర్యశీలి అనేవాడు దళాన్ని వదిలి పారిపోసాగాడు. అది గమనించిన మరొక దళపతి అతణ్ణి తరిమి పట్టుకుని, రాజు రణమల్లు దగ్గరకు తీసుకుపోయి, జరిగింది వివరించాడు.

రణమల్లు, శౌర్యశీలికేసి తీవ్రంగా చూస్తూ, ''ఒరే, నీ ఒడ్డూపొడుగూ, మెలితిరిగిన మీసం చూస్తుంటే, శత్రు వీరభయంకరుడిలా ఉన్నావు. అటువంటి నువ్వు పోరు ప్రారంభం కానున్న సమయంలో పిరికిపందలా పారిపోవడం ఏమిటి?'' అని గద్దించి అడిగాడు.


దానికి శౌర్యశీలి వినయంగా, ''మహారాజా! నేను పిరికితనం కొద్దీ పారిపోవడం కాదు. కొండకోన సైనికుల ముఖాలు చూడడమంటే నాకు చెడ్డ అసహ్యం. అందుకని వెనుదిరిగి పోదలచాను,'' అన్నాడు.



అజేయుడు గరుడుడు!


చిత్రాలు: గాంధి
అయ్య

9




అరుణ శయనమందిరం గురించి కోయయువతి అడిగింది.
నన్ను యువరాజు పంపారు.
తిన్నగా వెళ్ళు. అలంకరించబడిన అరుణగది కనిపిస్తుంది.
























అరుణగదిలో సుడులు తిరుగుతూన్న పొగ, సర్పం రూపంలో కనిపించింది. ఒక స్త్రీ ముఖం కు "ఢ" కనిపించింది. అరుణ శయ్యపై పడుకుని ఉన్నది.




సర్పం!
నాగబంధు ఆదిత్యుణ్ణి దెబ్బతీస్తాడు!
అరుణ నుంచి మాటా, పలుకూ లేకపోయేసరికి ఆదిత్యుడు దిగ్భ్రాంతి చెందాడు. ఆమె కళావిహీనయై కనిపించింది. ఒంటి మీద ఆభరణాలు లేవు. జుట్టు విరబోసుకుని ఉన్నది.
అరుణ స్థితిని గురించి విన్న మహారాజు మహేంద్రవర్మ అక్కడికి హడావుడిగా వచ్చాడు.


అరుణా! ఈ రోజు నీకు వివాహం. లేచి సిద్ధంకా!


ఎవరో, ఆమెకు ఏదో చేశారు.
చాలా జాగ్రత్తగా చూసుకో. పరిచారికలు లేవగానే నాకు తెలియజెయ్. నేను ఇప్పుడు మహారాజు వెంట వెళుతున్నాను!
చిత్తం ప్రభూ!


ఆమెకు ఎలాంటి ఇబ్బందీ కలిగించకండి. కొంతసేపటికి తేరుకోగలదనుకుంటాను.
నేనూ, అలాగే ఆశిస్తున్నాను.


వీరబాహూ! రాజగురువునూ, జ్యోతిష్కుణ్ణీ వెంటనే పిలిపించు.
చిత్తం, ప్రభూ!


వీరబాహు వెళ్ళాక....
ఆదిత్యా, ఈరోజు వివాహం జరగడం అసాధ్యం!
పట్టాభిషేకం కూడా వాయిదా వేయాలి!



అరుణ పరిచారికలలో ఒకతె నిద్రలేచింది.
అయ్యో! నేను ఒళ్ళుమరిచి నిద్రపోయాను!
రేఖా! లే లే... అక్కడ చాలా పనులున్నాయి.
యువరాణి... ఆగ్రహించగలదు.
యువరాణిని చూసి పరిచారికలు దిగ్భ్రాంతి చెందారు.
ఎందుకామె అలా విగ్రహంలా చూస్తున్నది?
క్షమించు యువరాణీ, మేము కాస్త ఎక్కువ నిద్రపోయాం.
మమ్మల్ని ఏం చేయమంటారో ఆజ్ఞాపించండి యువరాణీ!
యువరాణిలో ఏమాత్రం స్పందన లేదు.
చాలా వింతగా ఉంది!
అంతలో ఒక కాపలాభటుడు వచ్చాడు.
యువరాణిగారు నిద్రలేచారా? నేను యువరాజుకు తెలియజేయాలి.
లేచారు, కాని...
మాలా, నువ్వెళ్ళి యువరాజుకు తెలియజెయ్.
నువ్వు ఆమెను మాట్లాడించడానికి ప్రయత్నించు.
మాలా, మార్గంలో వీరబాహును చూసింది.
అయ్యో, ఇక్కడేం జరుగుతున్నది?
మాలా, అంతా అయోమయంగా ఉంది. పెళ్ళి వాయిదా పడింది.
పెళ్ళి వాయిదా పడిందా? ఎందుకు?
మాలా, నీకు సంగతి తెలియదా? యువరాణిగారు ఏదో చిత్తభ్రమలో ఉన్నారు.
నాగబంధు ఆదిత్యుణ్ణి చంపేస్తాడు!
-(ఇంకావుంది)

పశ్చిమ బెంగాల్‌లో దుర్గాపూజ

ఆశ్వీజ (సెప్టెంబర్-అక్టోబర్) మాసంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రమంతటా ఆనందోత్సాహాలతో దుర్గాపూజ జరుపుకుంటారు.

దుర్గాపూజ జరుపుకోవడం చాలా ప్రాచీనమైన సంప్రదాయం. భారతీయ సాహిత్యంలో 12వ శతాబ్దంలోనే దుర్గాపూజ గురించిన ప్రస్తావన ఉంది. అయితే, పూజా విధానంలో క్రమేణా పెద్ద మార్పులు చోటు చేసుకున్నాయి. ఒకప్పుడు జమీందారులు, వర్తకులు తమ ఇళ్ళల్లో దుర్గాపూజ జరుపుకునేవారు. ఇరుగు పొరుగు ప్రజలు ఆ పూజలో పాల్గొనేవారు. అందరికీ విందు భోజనాలు పెట్టేవారు.

అయితే, ఇవాళ దుర్గాపూజ ప్రజలందరూ కలిసి జరుపుకునే సామూహిక ఉత్సవంగా పరిణతి చెందింది. వివిధ సంఘాలు, సమాజాలు, కలిసికోవడం వల్ల పూజలకు ఒక విధమైన సార్వజనీనత సమకూరింది. దుర్గాపూజ సామాజిక, ప్రాముఖ్యతను సంతరించుకున్నది. ఇవాళ ఈ ఉత్సవం బ్రహ్మాండంగా, ఎంతో కోలాహలంగా నయనానందకరంగా జరుగుతున్నది.

ఒకప్పుడు దుర్గను మాత్రం పూజించేవారు. అయితే, ఇవాళ ఆమెను కుటుంబసమేతంగా పూజించడం జరుగుతున్నది. జగన్మాత అయిన దుర్గ-భర్త పరమశివుడు, కుమారులైన విఘ్నేశ్వర, కార్తికేయులు సమేతంగా పూజలందుకుంటున్నది.


దుర్గాపూజ మూడు రోజుల పాటు జరుగుతుంది. బ్రహ్మాండమైన దుర్గ, లక్ష్మి, సరస్వతి, గణేశ, కార్తికేయ విగ్రహాలను అలంకరించబడిన వేదికల మీద ప్రతిష్ఠించి పూజలు జరుపుతారు. చివరి రోజున అందంగా అలంకరించబడిన వాహనాల మీద మేళతాళాలతో ఆటపాటలతో నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకువెళతారు.

న్యూట్రిన్ క్విజ్ - 1 సమాధానాలు

1. డి. అటకామా ఎడారి.
2. బి. దామోదర్

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :



పొంచి ఉన్న ప్రమాదం

ఈనాడు ప్రజలు ఎంతో పర్యావరణ స్పృహకలిగిఉన్నారు. ముందు తరాల తమ సంతతికి ఆరోగ్యకరమైన నివాసాలను వదిలి వెళ్ళాలన్న శ్రద్ధవారిలో కనిపిస్తోంది. అందువల్ల భూమిని పరిరక్షించడానికి ఎన్నో చర్యలు చేపిడుతున్నారు. అయినప్పటికీ, ఒకప్పుడు మానవ జాతి ప్రగతికి సంకేతాలు గా భావించబడిన సాంకేతిక అద్భుతాలు, ఇవాళ పర్యావరణకు పెను ప్రమాదాలు గా పరిణమిస్తున్నాయి. మన పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, ఆటోమొబైల్ వాహనాలు, రకరకాల విద్యుత్ పరికరాలు పర్యావరణ కాలుష్యానికి ముఖ్యమైన కారణాలుగా ఉంటున్నాయి.

వాతావరణంలో రోజు రోజుకూ ఎక్కువవుతూ న్న బొగ్గుపులుసు వాయువు మా గ్రీన్‌హౌస్ వాయువు మరు తీవ్రమైన పర్యావరణ సమస్యలకు దారితీయ గలవని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

కాలుష్యం కారణంగా వాతావరణంలో వచ్చే మార్పులవల్ల 2050 నాటికి 15 నుంచి 35 శాతం జాతుల జంతువులు నశించిపోయే ప్రమాదం ఉన్నదని పరిశోధకులు చెబుతున్నారు.

''బొగ్గుపులుసు వాయువు వెలువడడాన్ని నియంత్రించడం ద్వారా వాతావరణం వేడెక్కడం తగ్గించడం ఒక్కటే ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు సరైన మార్గం,'' అని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

మన పరిసరాలు




సముద్రగర్భంలో ఫ్లాష్‌లైట్

హవాయి చుట్టుపక్కల సముద్రాలలో రాత్రుల్లో తిరిగే పొట్టితోకస్క్విడ్, ఆ జాతి జంతువుల్లోకెల్లా చాలా విభిన్నమైనది. దాని శరీరంలో 'ఫ్లాష్‌లైట్' అంటే మిణుగురు వెలుతురు ఉంది.

ఈ ఫ్లాష్‌లైట్ ప్రాణ రక్షణకు తోడ్పడుతుంది. సముద్ర గర్భంలోని నేల మీద తమను పట్టుకోవడానికి కాచుకుని ఉండే జంతువుల బారిన పడకుండా స్క్విడ్స్‌కు ఇది సాయపడుతుంది. ఈ వెలుతురు అవయవం అసాధారణమైన ప్రోటీన్స్‌తో తయారైన కుచ్చులా వెండిలా మెరిసే 'రిఫ్లెక్టర్ ప్లేట్స్'తో తయారైనది. దీన్ని 'రిఫ్లెక్టిన్స్' అంటారు. ఈ రిఫ్లెక్టిన్స్ చుట్టూ మెరిసే బ్యాక్టీరియాలు గుంపులు గుంపులుగా ఉంటాయి. స్క్విడ్స్‌వాటి వెలుతురును ఉపయోగించుకుంటాయి. అదే సమయంలో బ్యాక్టీరియా నివసించడానికి పోటీ రహిత ప్రదేశం లభిస్తుంది. ఆ విధంగా అవి పరస్పరం ఆధారపడి సహజీవనం సాగిస్తాయి. వీటిని కనుగొనడం మరిన్ని 'నేనో టెక్నొలాజికల్' విషయాలను తెలుసుకోవడానికి ఉపయోగపడగలదని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?



అతిచిన్న నీటిగుర్రం

నీళ్ళల్లో గుర్రం ఏమిటి అని ఆశ్చర్యపోతున్నారా? ఇది అసలు గుర్రమే కాదు. సముద్రజలాలలో నివసించే ఒక సాధు ప్రాణి. ఈజాతి ప్రాణుల్లో 'హిప్పోక్యాంపస్ డెనిస్' అనేది అన్నిటికన్నా చాలా చిన్నదని తెలియవచ్చింది.

మాంట్రియల్‌లోని మెక్‌గిల్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు, కెనడాలోని క్యూబెక్‌కు చెందినవారూ, హవాయి, హొనొలులు బిషప్ మ్యూజియంకు చెందినవారూ ఈ ప్రాణిని గుర్తించారు. ఇవి ఇండొనేసియా తీరానికి దూరంలో ఫారీస్ సెలోని పగడాల రాళ్ళ మధ్య లోతైన నీళ్ళల్లో దాగి ఉండడం కనుగొన్నారు.

ఈ ప్రాణులు సముద్రమట్టానికి దిగువ 13-90 మీటర్ల లోతులో ఉంటాయి. పగడాల బండలకు పట్టుకుని ఉండడానికి ఇవి తమ తోకలను ఉపయోగిస్తాయి. అసలు ఈ ప్రాణుల పరిమాణం ఎంతో తెలుసా? కొన ముక్కు నుంచి తోక చివరవరకు దాదాపు అర అంగుళం ఉంటుంది!

మన దేశం క్విజ్

ఈ నెల రవాణాశాఖకు సంబంధించిన కొన్ని విషయాలను తెలుసుకుందాం


1. మనదేశంలో మొట్టమొదట ఎక్కడి నుంచి ఎక్కడికి రైలు బండి నడిచింది. ఏ సంవత్సరంలో?
2. 'భారత నౌకాయాన పిత'గా పేరుగాంచిన ప్రసిద్ధ దేశభక్తుడు ఎవరు?
3. ఢిల్లీ విమానాశ్రయం పేరేమిటి?
4. భారతదేశంలో మొట్టమొదట విమానాన్ని నడిపిన వారెవరు? ఏ సంవత్సరంలో?
5. 'షికారా'లో స్వారీ చేయాలంటే మనం ఎక్కడికి వెళ్ళాలి?



(సమాధానాలు 66వ పేజీలో)




ఫోటో వ్యాఖ్యల పోటీ



MAHANTESH C. MORABAD

ఈ ఫోటోలకు ఒక్క మాటలోగాని, చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



MAHANTESH C. MORABAD

వ్యాఖ్యలను కాంపిటీషన్ పోస్టుకార్డు పైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు డిసెంబర్ 2006 సంచికలో ప్రచురిస్తాం.
ఉత్తమమైన వ్యాఖ్యకు రూ.100 బహుమానం.
ఫోటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నై - 600 097.

అభినందనలు

ఆగస్ట్ నెల పోటీ ఫలితాలు

కొత్తపల్లి వెంకట్ వివేక్ సూర్య
సన్నాఫ్ కె. కృష్ణరావు
పి.వి.రెడ్డి బిల్డింగ్ I ఫ్లోర్ డి.నం. 8-1-106
ఐ.డి.ఏ. ఖమ్మం - 507 002
(ఆం.ప్ర)

ఫోటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫోటో : పొందాలంటే ఫలం!
రెండవ ఫోటో : అందించాలి జలం!



సమాధానాలు :

1. ముంబాయి నుంచి థానేకు. 1853వ సం.లో.
2. ప్రసిద్ధ పారిశ్రామికవేత్త జె.ఆర్.డి. టాటా. ముంబాయి నుంచి కరాచీకి; 1932లో.
3. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం.
4. వ.ఉ. చిదంబరం పిళ్లై.
5. కాశ్మీరు శ్రీనగర్ దాల్‌లేక్.

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)



పెట్రోల్ పొదుపు రహస్యం



కార్ల తయారుచేసే ఒక సంస్థ వినూతనమైన కారు పందాన్ని ఏర్పాటు చేసింది. పోటీదారులు కంపెనీ బ్రాండ్ కొత్త కార్లను నగరం రైల్వేస్టేషన్ నుంచి విమానాశ్రయం వరకు తమకు ఇష్టమైన మార్గంలో నడపాలి. గమ్యాన్ని మొదట చేరుకున్నవారు కాకుండా, తక్కువ పెట్రోలును వినియోగించుకున్నవారు విజేతగా ఎంపిక చేయబడతారు. రామారామ్, గోవిందరామ్ అనే ఇద్దరు చివరికి పోటీదారులుగా నిలిచారు. రైల్వేస్టేషన్ నుంచి విమానాశ్రయానికి ఒక ప్రధాన రోడ్డు మార్గముంది. అయితే, మార్గమధ్యంలో కొన్ని సిగ్నల్స్‌ను దాటుకుని వెళ్ళవలసి ఉంటుంది. దానికి ప్రత్యామ్నాయాలుగా అనేక మలుపులు తిరుగుతూ అడ్డదారుల్లో వెళ్ళే, దూరం కొంత తక్కువగా ఉన్న, సిగ్నల్స్ బెడద లేని మార్గాలు కూడా ఉన్నాయి. గోవిందరామ్‌కు దగ్గరిమార్గాల గురించి బాగా తెలుసు. అందువల్ల అతడు అలాంటి ఒక మార్గం గుండా బయలుదేరాడు. రామారామ్ ప్రధాన మార్గం గుండా వెళ్ళాడు. ఎదురుచూసిన విధంగానే గోవిందరామ్ గమ్యస్థానాన్ని మొదట చేరుకున్నాడు. అయితే, అందరూ ఆశ్చర్యపడేలా తక్కువ పెట్రోల వినియోగించిన రామారామ్ పోటీలో విజేతగా ప్రకటించబడ్డాడు.

బహుమతి అందుకున్న తరవాత రామారామ్ ఇలా వివరించాడు : దూరం తక్కువైనంత మాత్రాన అన్ని వేళలా పెట్రోలు పొదుపు చేయడం సాధ్యంకాదు. గోవిందరామ్ ప్రయాణించింది తక్కువ దూరమే. అయినా అతడు సందుగొందుల గుండా అనేక మలుపులు తిరగవలసివచ్చింది. ప్రతిసారీ అతడు బ్రేకులు, క్లచ్‌లు వేయడం, గేర్లు మార్చడం అవసరమయ్యింది. అందువల్ల ఇంజను శక్తి వృథా కావడం, ఎక్కువ పెట్రోలు వినియోగించడం అవసరమవుతుంది. అయితే, నేను విశాలమైన ప్రధాన మార్గం గుండా ప్రయాణించినందువల్ల టాప్‌గేర్‌లో, క్లచ్, బ్రేక్ ఉపయోగించకుండా ఒకే విధమైన వేగంతో ప్రయాణించాను. ప్రతి సిగ్నల్‌వద్ద పెట్రోలు వృథా కాకుండా ఇగ్నిషన్ స్టాప్ చేసి పెట్టాను. అందువల్ల నేను గమ్యాన్ని చేరడానికి కొద్దిగా ఆలస్యమైనప్పటికీ, పెట్రోలును పొదుపు చేయగలిగాను!''

మిగతా విషయాలు ఒకేలా ఉన్నప్పటికీ మంచి డ్రైవింగ్ అలవాట్లు, మనం ఎంపిక చేసే మార్గాలు పెట్రోలు వినియోగాన్ని నిర్ణయిస్తాయి.

CHANDAMAMA (Telugu) OCTOBER 2006
Regd. with Registrar of Newspaper for India No. 1114/57. Regd No. TN/CC(S)Dn/159/06-08
Licensed to post WPP - Inland No.TN/CC(S)Dn/84/06-08, Foreign No. 85/06-08